జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 16 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 100 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: విదియ - 24:55:26 వరకు నక్షత్రంఆరుద్ర - 16:13:45 వరకు కరణంబాలవ - 14:42:13 వరకు, కౌలవ - 24:55:26 వరకు పక్షంశుక్ల యోగంవృద్ధి - 24:34:54 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందం

**స్వాగతిస్తూ ఎక్స్ వేదికగా మోడీ ప్రకటన**
**ఒప్పందంతో మార్కెట్లో మళ్లీ జోరు**
**అమాంతంగా పెరిగిన బంగారం, వెండి ధర**

న్యూఢిల్లీ,జూన్15(ప్రజాజ్యోతి): అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై భారత ప్రధాని నరేంద్రమోదీ స్వాగతించారు. ఉద్రిక్తతలను ముగించేందుకు ఇరుదేశాలు ఓ

మిగతా1 2లో..

## తగ్గిన సింగరేణి బొగ్గు నిల్వలు

**తెలంగాణ, ఏపీలలో కనీస నిల్వల కొరత**
**కేంద్ర విద్యుత్ మండలి నివేదికలో వెల్లడి**

హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావం, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు తగినంత బొగ్గు థర్మల్ ప్లాంట్లకు సరఫరా కావడం లేదు. తెలంగాణ, ఏపీ, గుజరాత్, పలు ఇతర రాష్ట్రాల థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు కనీస స్థాయికన్నా దారుణంగా పడిపోయాయని కేంద్ర విద్యుత్ మండలి (సీఈఏ) తాజా నివేదికలో స్పష్టం చేసింది.జూన్ 13 నాటికి

మిగతా 2లో..

# మెట్రో విస్తరణకు మోకాలడ్డిన కిషన్ రెడ్డి

## హైదరాబాద్ అభివృద్ధిని విస్మరించిన కేంద్రమంత్రి

- కేసీఆర్ కనుసన్నల్లో పనిచేస్తున్న గంగాపురం
- ఎన్‌వోసి ఇప్పించడంలో కూడా కిషన్ రెడ్డి విఫలం
- ఎల్‌అండ్‌టికి రుణ బదలాయంపును అడ్డుకున్న పెద్దమనిషి
- అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవనే భయంలో బిజెపి
- మోడీ హామిల అమలుపై చెప్పండి.. నేను రాజీనామాకు సిద్దం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శలు

ఐఆర్‌ఎఫ్‌సీ నుంచి ఎల్‌అండ్‌టీకి 4 శాతం వడ్డీకి రూ.13,600 కోట్ల రుణం ఇప్పించామని సీఎం తెలిపారు. బ్యాంకుల అప్పులకు రేవంత్ రెడ్డికి తేలికగా పనిచేస్తే తెలంగాణలో బీజేపీకి ఇబ్బందులు వస్తాయని కిషన్‌రెడ్డియయ ఖట్టర్, అశ్వినీకి చెప్పారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఖట్టర్, అశ్వినీకి చెప్పాకే సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.





హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి): మెట్రో విస్తరణను బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్రో విస్తరణ జరిగేచోట బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలే ఉన్నారని తెలిపారు. సమస్యలపై మాట్లాడదామంటే కేంద్రమంతి కిషన్‌రెడ్డి సమయం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. సోమవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు. మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి నిధులు విడుదల చేయిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. లోన్ బదిలీ కాకుండా కిషన్‌రెడ్డి వల్లే మెట్రో విస్తరణ ఆగిందని ఆరోపించారు. మెట్రో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలని సూచించారు. అంతా తామే భరిస్తామని.. ఎన్‌వోసి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా మెట్రోను తాము విస్తరిస్తామని కేంద్ర పెద్దలతో తాము చెప్పామని పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం జరుగుతోందని మెట్రోపై కిషన్‌రెడ్డి కుట్ర పన్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రుణం ఇవ్వకపోతే కనీసం ఎన్‌వోసి అయినా ఇప్పించరా? అని నిలదీశారు. నిధులు ఇప్పించి ఎన్‌వోసి ఇస్తే శాలువా కప్పి ఆయనను సన్మానిస్తామని తెలిపారు. కిషన్‌రెడ్డిని కేసీఆర్ తిట్టినట్లు తాను తిట్టలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు లొంగిపోయి కిషన్‌రెడ్డే అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. ఆయన వెనుక కేటీఆర్ ఉన్నారని ఆరోపించారు. కేటీఆర్ కుట్రలకు కేంద్రమంత్రి సహకరిస్తున్నారని ఆక్షేపించారు. కేటీఆర్ కుట్రలు చేస్తుంటే.. కిషన్‌రెడ్డి

మిగతా 2లో..

## భారత్, స్లోవేకియా బంధాలకు కొత్త అధ్యాయం

- రెండు దేశాల మధ్య "సమగ్ర భాగస్వామ్యం"
- కార్మిక వలసలపై అవగాహన ఒప్పందం
- రాబర్ట్ ఫికోతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు



న్యూఢిల్లీ,జూన్15(ప్రజాజ్యోతి): భారత్, స్లోవేకియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెట్టాయి. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలను "సమగ్ర భాగస్వామ్యం" (కాంప్రెహెన్సివ్ పార్ట్‌నర్‌షిప్) స్థాయికి పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. స్లోవేకియా రాజధాని బ్రాటిస్లావాలో ఆ దేశ ప్రధాని రాబర్ట్ ఫికోతో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ చారిత్రక సందర్భంలో తీసుకున్న నిర్ణయం ఇరు దేశాల మధ్య ఉన్న పరస్పర విశ్వాసం, ఉమ్మడి ప్రాధాన్యతలు, భవిష్యత్ దార్శనికతకు

మిగతా 2లో..

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికతో ప్రజలకు చేరువయ్యాం

- కొన్ని విభాగాలు ఇంకా ప్రజల్లోకి వెళ్లలేకపోయాయి
- అన్ని శాఖలు చేపట్టిన కార్యక్రమాలకు ప్రచారం కల్పించాలి
- గ్రామాల్లో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- మీడియా, డిజిటల్ మీడియాతో చేసిన పనులకు ప్రాచుర్యం
- క్షేత్రస్థాయిలో వెళ్లని అధికారులపై చర్యలు తప్పవు
- ప్రగతి ప్రణాళికపై సచివాలయంలో సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలను కొన్ని విభాగాలు ఆశించినంతగా చెప్పుకోలేకపోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వెంటనే అన్ని శాఖలు తాము చేపట్టిన కార్యక్రమాలకు తగినంత ప్రచారం కల్పించాలని సూచించారు. సంబంధిత ఉన్నతాధికారులు ఆ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తాము చేసిన మంచి పనులు చెప్పుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ స్థాయిల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ను నమోదు చేయాలని, గ్రామాల్లో వచ్చిన సమస్యలను కూడా ఆయా శాఖలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మూడు నెలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలన్నీ నమోదు చేయాలని

మిగతా 2లో..

## డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం

తెలంగాణ వరి ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
రైతులు వాటినే పండించేలా సరైన దిశానిర్దేశం
మిల్లర్లు కొనుగోలు చేసే రకాలను పండిస్తే మేలు
ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
కేబినేట్ సబ్‌కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి సూచనలు



హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో 8 మేలురకం వరి వంగడాల సాగును పెద్దఎత్తున ప్రోత్సహించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విదేశాల్లో తెలంగాణ బియ్యానికి బాగా డిమాండ్ ఉందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర పలికే అవకాశం ఉందని వెల్లడించారు. తెలంగాణ సోనామసూరి సహా ఎగుమతులకు అనుకూలమైన వరి రకాలపై రైతన్నలు దృష్టిపెట్టాలని సూచించారు. ఇందుకోసం రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సోమవారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎగుమతి రకాల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేబినెట్ సబ్ కమిటీకి వ్యవసాయ నిపుణుల కీలక సూచనలు చేశారని తెలిపారు. ఆ 8 రకాల

మిగతా 12లో..

## తెలంగాణలో 19 నుంచి భారీ వర్షాలు

### అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి

హైదరాబాద్,జూన్ 15(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జూన్ 19వ తేదీ నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో సోమవారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరమని వారికి స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని మంత్రి చెప్పారు. జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్రత పెరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ప్రజల ప్రాణాలతోపాటు వారి ఆస్తుల రక్షణెళి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో మోగిన బడిగంటలు

**రాష్ట్రవ్యాప్తంగా తెరుసుకున్న స్కూళ్లు**
**మళ్లీ రెఓడ్డెక్కిన బస్సులు, ఆటోలు**
**విద్యార్థులకు స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**



హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి): వేసవి సెలవులు ముగియడంతో సోమవారం స్కూళ్లు పునఃప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ఇంటికే పరిమితం అయిన విద్యార్థులు మళ్లీ బడిబాట పట్టారు. ఉదయమే మళ్లీ ఆటోలు, బస్సులు రయ్‌మంటూ రోడ్లపైకి వచ్చాయి. స్కూల్లను ముస్తాబు చేయడంతో విద్యార్థులు కేరింతలు కొడుతూ స్కూళ్లకు చేరారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు తెరుచుకున్నాయి. దీంతో విద్యార్థులు బడిబాట పట్టారు. పాఠశాలలకు

మిగతా 12లో..

## తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

**రాజ్‌భవన్ స్కూల్‌లో ప్రారంభించిన మంత్రి పొన్నం**

హైదరాబాద్,జూన్15(ప్రజాజ్యోతి): తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం ప్రారంభమైంది. సోమవారం ఉదయం రాజ్‌భవన్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన మంత్రి.. వారికి పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో

మిగతా 12లో..




## మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.

మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఏ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

### మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు

1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.




### మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి

మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ **(https://udgam.rbi.org.in)** లో చూడండి.

క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి

మరిన్ని వివరాల కోసం, **https://rbikehtahai.rbi.org.in**ని సందర్శించండి
అభిప్రాయం కోసం, **rbikehtahai@rbi.org.in**కు వ్రాయండి.

**అధికారిక వాట్సాప్ నం.** 9999041935

ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

## జనం మెచ్చిన నేతకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**– వాంకిడి ఎక్స్ రోడ్డు నుండి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం**





**నేరడిగొండ జూన్ 15 (ప్రజాజ్యోతి) :** బోథ్ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, జనం మెచ్చిన నేత, రాజురా ముద్దుబిడ్డ, బోథ్ శాసనసభ్యులు (ఎమ్మెల్యే) అనిల్ జాదవ్ జన్మదిన వేడుకలు నియోజకవర్గంలో ఒక రోజు ముందే మిన్నంటాయి. 'రైతే రాజు' అని నమ్మి ప్రజల గుండెల్లో రారాజుగా నిలిచిన తమ అభిమాన నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని నెరడిగొండ మండలంలోని రాజురా గ్రామస్తులు, అభిమానులు ముందస్తు జన్మదిన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా వాంకిడి ఎక్స్ రోడ్డు నుండి రాజురా గ్రామం వరకు అభిమానులు, యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. తమ ప్రియతమ నాయకుడు అనిల్ జాదవ్‌కు నినాదాలు చేస్తూ, ఉత్సాహభరిత వాతావరణంలో ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజురా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను రాజులా అధిరోహింపజేసి, అభిమానులు, గ్రామస్తులు భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి, ఒక రోజు ముందే జన్మదిన శుభాకాంక్షల వెల్లువ కురిపించారు. తమ నాయకుడి పుట్టినరోజును పురస్కరించుకుని గ్రామంలో భారీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజల క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న అనిల్ జాదవ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ





**నేరడిగొండ, జూన్ 15( ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సోమవారం గ్రామ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి ఘనంగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించి, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులందరినీ జడ్పీ హైస్కూల్‌లోనే చేర్పించాలని కోరారు. వచ్చే ఏడాది నుండి ఈ పాఠశాల ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో 'పబ్లిక్ స్కూల్'గా ఆధునీకరించబడుతుందని వార్డు సభ్యులు సాబ్లే సంతోష్ సింగ్ తెలిపారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి లేదా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని వీడీసీ అధ్యక్షులు ఏలేటి రవీందర్ రెడ్డి హామీ ఇచ్చారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యనందిస్తామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు వాడుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు పద్మ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోతి గులాబ్ సింగ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాబ్ అప్లికేషన్ ఫీజును తగ్గించాలి

**– బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్**

**– నిరుద్యోగులపై అదనపు భారం మోపొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**మంచిర్యాల, 15, జూన్ (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్లకు దరఖాస్తు ఫీజులను భారీగా పెంచిన నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంచిర్యాల లో సోమవారం ఆయన మాట్లాడుతూ, గతంలో సుమారు రూ.200గా ఉన్న ఉద్యోగ దరఖాస్తు ఫీజును ఏకంగా రూ.1000కు పెంచడం నిరుద్యోగ యువతపై అదనపు ఆర్థిక భారం మోపినట్లేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుంచి ఒక్క పైసా కూడా తీసుకోబోమని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ప్రస్తుతం అధిక ఫీజులు విధించడం ద్వారా నిరుద్యోగ యువతను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం వేలాది మంది నిరుద్యోగ యువకులు హాస్టళ్లు, అద్దె గదుల్లో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారని, కుటుంబాలపై ఆధారపడి లేదా అప్పులు చేసి చదువుకుంటున్న వారికి ఫీజుల పెంపు మరింత భారంగా మారిందని తెలిపారు. ఒకే అభ్యర్థి అనేక ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఉండటంతో, ప్రతి దరఖాస్తుకు రూ.1000 చొప్పున చెల్లించడం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. నిరుద్యోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పెంచిన జాబ్ అప్లికేషన్ ఫీజులను వెంటనే తగ్గించాలని, నిరుద్యోగులకు అనుకూలమైన విధానాలను అమలు చేయాలని నరెడ్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ నియామక ప్రక్రియను పారదర్శకంగా, అందుబాటులో ఉండే విధంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# రీల్స్ నుంచి వెండితెరకు.. బాసర బాలుడి టాలీవుడ్ ఎంట్రీ






**సింగ్ గీతం'తో సినీ రంగంలో అడుగుపెట్టిన గుర్రప్ప వినయ్ కుమార్**

**సోషల్ మీడియా స్టార్ నుంచి చైల్డ్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు**

**బాసర, జూన్ 15(ప్రజా జ్యోతి) :** సోషల్ మీడియా వేదికగా రీల్స్, కామెడీ వీడియోలతో వేలాది మంది అభిమానులను సంపాదించిన బాసరకు చెందిన బాలుడు గుర్రప్ప వినయ్ కుమార్ ఇప్పుడు వెండితెరపై మెరిసి అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు రూపొందించిన సింగ్ గీతం చిత్రంలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి టాలీవుడ్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించాడు.

**సోషల్ మీడియాతో గుర్తింపు :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రానికి చెందిన గుర్రప్ప రాజేశ్వర్, సరస్వతి దంపతుల కుమారుడు వినయ్ కుమార్ చిన్నప్పటి నుంచే వినోదాత్మక వీడియోలు రూపొందిస్తూ సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్నాడు. తండ్రి ఫోన్‌లో ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వేదికగా కామెడీ, సామాజిక సందేశాలతో కూడిన వీడియోలను పోస్ట్ చేస్తూ మంచి గుర్తింపు పొందాడు. తన సహజ నటన, హావభావాలతో ఆకట్టుకున్న వినయ్‌కు సోషల్ మీడియాలో వేలాది మంది ఫాలోవర్లు ఏర్పడ్డారు. అదే గుర్తింపు అతనికి సినిమా అవకాశాన్ని తెచ్చిపెట్టింది.

**'సింగ్ గీతం'లో అవకాశం :** సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందిన వినయ్ కుమార్ 'సింగ్ గీతం' చిత్రానికి నిర్వహించిన ఆడిషన్స్‌లో ఎంపికయ్యాడు. సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి తన పాత్రకు న్యాయం చేశాడని చిత్రబృందం ప్రశంసించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**చదువుతో పాటు నటన :** ప్రస్తుతం బాసరలోని నాగభూషణ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న వినయ్ కుమార్, చదువుతో పాటు సోషల్ మీడియాలో సృజనాత్మక వీడియోలు రూపొందిస్తున్నాడు. సామాజిక అవగాహన కల్పించే అంశాలపై కూడా వీడియోలు చేస్తూ ప్రేక్షకుల ఆదరణ పొందుతున్నాడు.

**బాసరకు గర్వకారణం :** బాసరకు చెందిన బాలుడు టాలీవుడ్‌లో అడుగుపెట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని చిత్రాల్లో నటించి బాసరకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇటీవల స్థానికులు వినయ్ కుమార్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య -హెచ్‌ఎం మధుసూదన్ రెడ్డి





**నేరడిగొండ, జూన్ 15 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న, ఉప సర్పంచ్ ఆడేపు రవి, ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.

**బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా.. ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి పూర్తి చేసుకుని హైస్కూల్‌లోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు, గ్రామస్థులు బ్యాండ్ మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు.

**ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి :**

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధనతో పాటు, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందిస్తోందని గుర్తుచేశారు. తల్లిదండ్రులు అనవసరంగా పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించి ఆర్థికంగా నష్టపోవద్దని, ప్రభుత్వ బడుల్లోనే పేద విద్యార్థులకు పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కీర్తి గౌడ్, సిఆర్పి పి. సురేందర్, ఉపాధ్యాయులు ఠాకూర్ గంగా సింగ్, వెంకటరమణ, లింగం, సరిత, వాణిశ్రీ, శివలీల, గ్రామ పెద్దలు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల, 15, జూన్ (ప్రజాజ్యోతి) :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్‌లతో కలిసి కలెక్టర్ అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన కావేరి శోభ తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితాలో వచ్చిందని, తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సెగ్గెం ప్రసాద్ ఎస్సీ కులానికి చెందిన నిరుపేదనని, జీవనాధారంగా ఆటోతో పాటు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన కట్ల పోసక్క, కట్ల పోచంలు గ్రామ శివారులో చేపట్టిన అక్రమ కల్వర్టు నిర్మాణం వల్ల తమ భూమి ఆక్రమణకు గురవుతోందని, ఈ విషయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కరీంనగర్ జిల్లా భగత్‌నగర్‌కు చెందిన సత్యనారాయణ రావు లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో ఉన్న తన భూమి గోదావరి నీటిలో మునిగిపోయిందని, సమగ్ర విచారణ జరిపి తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. జిల్లాలోని దేవాపూర్‌కు చెందిన కాంపెలి వెంకటేశం తన కుమారుడికి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో సీటు ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన కళ్యాణి తనకు గృహజ్యోతి, గ్యాస్ రాయితీ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హుల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**కేజీబీవీ నిర్మాణ పనుల పరిశీలన......... :**

అంతకుముందు నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేసిన విశ్రాంత ఉద్యోగుల సంఘం**



**మంచిర్యాల, 15, జూన్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య తెలిపారు. జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ముఖ్యంగా సీపీఎంఆర్ఎస్ హెల్త్ కార్డు పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.8 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని, పెరిగిన గ్రాట్యుటీ పరిమితి రూ.20 లక్షలను 2017 సంవత్సరం నుంచే అమలు చేసి బకాయిలు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా గత 25 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని బొగ్గు గనుల పెన్షన్‌ను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, అర్హులైన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్లు మంజూరు చేసి వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు చెప్పారు. అలాగే తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని, సొంత ఇల్లు లేని విశ్రాంత ఉద్యోగులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గృహాలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. సింగరేణిలో పెండింగ్‌లో ఉన్న మారు పేర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఏరియా ఆసుపత్రుల్లో గోల్డెన్ షేక్ కలిగిన విశ్రాంత ఉద్యోగులకు రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులకు సంబంధించిన మందులను ప్రతి నెలా అందుబాటులో ఉంచాలని, ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను విశ్రాంత ఉద్యోగులకు కేటాయించాలని కూడా డిమాండ్ చేసినట్లు వెల్లడించారు. ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్లబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఏ. గంగయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటం లక్ష్మణ్, నాయకులు జే. రాజన్న, జి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు ప్రారంభం-పాఠ్యపుస్తకాలు పంపిణీ



**జన్నారం, జూన్ 15 (ప్రజాజ్యోతి) :** 45 రోజుల సెలవుల తర్వాత సోమవారం పాఠశాలలు ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కొత్త పాఠ్య పుస్తకాలు, పుస్తకాలను పంపిణీ చేశారు. జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, ధర్మారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ ఆత్రం గోదావరి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీ నారాయణ లు పాఠ్యపుస్తకాలు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికే విద్యాశాఖ ను సీఎం రేవంత్ రెడ్డి తనవద్దనే ఉంచకున్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో విద్యార్థుల కోసం అల్పాహారం అందిస్తుందని అన్నారు. ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నారని కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజేశం, ఎంబడి సత్తన్న, ఉపాధ్యాయులు రాజేశం, శ్రీకాంత్, వనిత, సుజాత, గల్ఫ్ అసోసియేషన్ అధ్యక్షుడు మగ్గిడి తిరుపతి,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపికకు వినతి పత్రం ఇచ్చిన టిఏజిఎస్ గాదిగూడ మండల కమిటీ



**గాది గూడ, జూన్ 15 (ప్రజాజ్యోతి) :** గాదిగూడ మండల కేంద్రంలో నూతన పాఠశాల భవన ప్రారంభానికి సోమవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం గాదిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో సరైన రోడ్లు లేకపోవడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఫిప్రి గ్రామానికి రోడ్డు మరమ్మత్తు చేయాలని, అలాగే లొద్ది గూడ, పూనాగూడ, కొలమ గ్రామాలకు తక్షణమే రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. దానికి ఎంపీ నగేష్ సానుకూలంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కుమ్ర భీంరావ్, కమిటీ సభ్యులు గేడం శేడుము తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణి



**సోన్, జూన్ 15 (ప్రజాజ్యోతి) :** మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాలం విద్యా సాగర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచకొండ సాగర్, ఉప సర్పంచ్, సరికెల గంగన్న ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 19న 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్' పంపిణీ

**– ప్రతి విద్యార్థి బడికి రావాలి : కాంగ్రెస్ నేతలు**




**ఆసిఫాబాద్ జూన్ 15 ప్రజా జ్యోతి :** చదువు ద్వారానే మనిషికి గౌరవమని, నేటి బాలలే రేపటి పౌరులని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నూలే నారాయణ పేర్కొన్నారు. ప్రతి ఊరూ తిరిగి ప్రతి విద్యార్థి చదువుకునేలా చూడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్'ను ఈనెల 19న అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మార్పులు తీసుకొచ్చామని, నిరుపేద కుటుంబాల విద్యార్థులు ప్రభుత్వ బడుల్లోనే చేరాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను పనికి కాదు, బడికి పంపాలని, చదువుతోనే గౌరవ మర్యాదలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ పాల్గొన్నారు.

## బాధితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**"ప్రజావాణి"లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**మంచిర్యాల, 15, జూన్ (ప్రజాజ్యోతి) :** బాధితుల నుంచి అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి, చట్టప్రకారం వాటిని వేగవంతంగా పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు, ఫిర్యాదులను పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన సీపీ, అందిన ఫిర్యాదులపై పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చట్టబద్ధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు మరింత చేరువయ్యే లక్ష్యంతో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ నిరంతరం కృషి చేస్తోందని సీపీ తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అన్ని విధాలుగా చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- ఎఫ్ఏక్యూ నిబంధనల మేరకు సేకరణ జరపాలని అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశం

వనపర్తి ప్రతినిధి, జూన్ 15 (ప్రజాజ్యోతి): వరి ధాన్యం కొనుగోళ్లను పూర్తిగా ఎఫ్ఏక్యూ (ఫెయిర్ యావరేజ్ క్వాలిటీ) నిబంధనలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం పానగల్ మండలంలోని జమ్మాపూర్, శాఖాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం సేకరణ, తూకాలు,



లోడింగ్, రవాణా ప్రక్రియలను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని సూచించారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు పరిశీలించి సకాలంలో కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు కేంద్రాల్లో హమాలీల సంఖ్యను పెంచాలని, లోడింగ్, అన్‌లోడింగ్ పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు సంబంధించిన ట్రక్ షీట్ల అప్‌డేషన్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేసి రవాణాలో ఆలస్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. తూకాలు, లోడింగ్ పనులు ఎంత వేగంగా పూర్తవుతాయో దానికి అనుగుణంగా సరిపడా రవాణా వాహనాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి అలసత్వాన్ని సహించబోమని స్పష్టం చేసిన ఆయన, అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చినప్పుడు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి డీఈఓ ద్వారా ప్రత్యేక జీవో, సర్క్యులర్ జారీ చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ డిమాండ్

మహబూబ్‌నగర్, జూన్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 2026–27 విద్యా సంవత్సరానికి ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్ జి. మురళిమోహన్‌కు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ డాక్టర్ బండి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏడాది మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని కోరారు. ఒక విద్యార్థికి పూర్తిగా ఉచిత విద్య, మరో విద్యార్థికి 50 శాతం ఫీజు రాయితీ కల్పించే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండితీ నర్సిములు మాట్లాడుతూ నేటి



పరిస్థితుల్లో అనేక మంది జర్నలిస్టులు తగిన వేతనాలు లేక, కుటుంబ పోషణకే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న విద్యా ఖర్చుల నేపథ్యంలో తమ పిల్లలకు ఉన్నత విద్య అందించడం కష్టసాధ్యంగా మారిందని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో అనేక మంది జర్నలిస్టులకు స్థిరమైన ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో పెరుగుతున్న ఫీజుల కారణంగా జర్నలిస్టుల పిల్లల విద్యాభ్యాసం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల కుటుంబాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ప్రత్యేక జీవో లేదా సర్క్యులర్ జారీ చేసి ఉచిత విద్యా సదుపాయాన్ని అమలు చేయాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ విషయంపై సానుకూలంగా స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కమిటీ సభ్యుడు ఉమా మహేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్, సంయుక్త కార్యదర్శి ఖాజా మైనొద్దీన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగల్ల నరసింహులు, నాయకులు శ్యామ్యూల్ సుందర్ చారి, ఆర్కే శ్రీనివాస్ గౌడ్, వేణుగోపాల్, సుకుమార్, మహిపాల్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## "బుడిబుడి అడుగులతో బడిబాట.. విద్యార్థులకు ఘన స్వాగతం"

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూన్ తెలంగాణ రాష్ట్రం అంతటా జూన్ 15న పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దీన్నే గ్రామంలో పీ.ఎస్.ప్రాథమిక పాఠశాలలోవిద్యార్థులకు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల



భవనాన్ని రంగురంగుల బెలూన్లతో అలంకరించి,చిన్నారులనుఆహ్వానించారు.అనంతరంప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపించి వారి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి కొత్త విద్యా సంవత్సరానికి స్వాగతం పలికారు.ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన,పోషకాహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రధానోపాధ్యాయులు రాఘవేందర్ రెడ్డి తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరై విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గోపి.తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కల పోలియో మందుతో పిల్లల భవిష్యత్తుకు భద్రత

- జూన్ 28న 0-5 ఏళ్ల చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

వనపర్తి ప్రతినిధి, జూన్ 15 (ప్రజాజ్యోతి): జిల్లాలో జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దేశంలో పోలియో కేసులు లేకపోయినా, పొరుగు దేశాల్లో వ్యాధి కొనసాగుతున్న నేపథ్యంలో 0–5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఇప్పటికే పోలియో డోసులు తీసుకున్న పిల్లలకు కూడా ఈ ప్రత్యేక కార్యక్రమంలో తప్పనిసరిగా చుక్కలు వేయించాలన్నారు. సోమవారం ప్రజావాణి హాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వైద్య, విద్య, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పోలియో బూత్‌లకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలన్నారు. జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం జూలై 13న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలని ఆదేశించారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు




అందించి రక్తహీనత, జీర్ణ సమస్యలు, ఎదుగుదల లోపాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్, ఆల్బెండజోల్ మాత్రలు తగినంతగా అందుబాటులో ఉన్నాయని, కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఆర్ఓ సూర్యప్రకాశ్, జడ్పీ సీఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల హాజరు శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి: డీఈవో విజయకుమారి

- పాఠశాలల పునఃప్రారంభం నాడు ఆకస్మిక తనిఖీలు

మహబూబ్‌నగర్, జూన్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పాఠశాలలు పునఃప్రారంభమైన తొలి రోజునే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు నమోదు, విద్యా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి సోమవారం జడ్చర్ల మండలంలోని





పోలేపల్లి ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, గంగాపూర్ ప్రాథమిక పాఠశాల, రామస్వామి గుట్ట తండా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద ఆదిరాల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులు, బోధనా కార్యక్రమాల ఏర్పాట్లను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా పోలేపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉదయపు ప్రార్థనా కార్యక్రమంలో పాల్గొన్న డీఈవో విజయకుమారి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కొత్త విద్యా సంవత్సరాన్ని లక్ష్యసాధనకు వేదికగా మలుచుకోవాలని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలకు హాజరైన విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. తొలి రోజునే విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలు అందేలా చర్యలు చేపట్టిన పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల నమోదు, హాజరు వివరాలను పరిశీలించిన విజయకుమారి, హాజరు శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలకు రాని విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో సంప్రదింపులు జరపాలని, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే తరగతి గదుల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

ఈ తనిఖీలలో జడ్చర్ల మండల విద్యాధికారి మంజులాదేవి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుకు న్యాయం జరగాలి : ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూన్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి



బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి ఎస్పీ వినతిపత్రాలను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా విని పరిశీలించారు. ఈ సందర్భంగా అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖను ఆశ్రయించినప్పుడు వారి వినతులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, పారదర్శకంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిశీలించి, బాధితులకు న్యాయం చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా సేవలందించడం ప్రతి పోలీసు అధికారికి బాధ్యత అని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా - ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో ఆధార్ సేవా కేంద్రలు ప్రారంభం..

నారాయణపేట ప్రతినిధి జూన్ 15 ప్రజా జ్యోతి 2026–27 విద్యా సంవత్సరానికి పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా విద్యార్థుల ఆధార్ సంబంధిత సేవలను వేగవంతం చేయడానికి నారాయణపేట జిల్లా కేంద్రంలోని పరిమలాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి డివిఓ గోవిందరాజులు గారు, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్ శ్రీనివాసులు గారు, సమగ్ర శిక్ష జోనల్ కోఆర్డినేటర్ సుదర్శన్ రెడ్డి గారు, ఏ ఏం ఓ విద్యాసాగర్,ఎస్ ఓ నాగార్జునరెడ్డి జిల్లా కోఆర్డినేటర్ శివప్రసాద్ గారు , ప్రధానోపాధ్యాయులు మరియు, నారాయణపేట మండల ఆపరేటర్స్ ఆనంద్, రషీద్, శ్రీ కృష్ణ, సమీర్ ,పాఠశాల సిబ్బంది సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఈవో గోవిందరాజులు గారు మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు సంబంధించి 23,626 తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్లు, 5,433 కొత్త ఆధార్ నమోదు దరఖాస్తులు మరియు ఇతర ఆధార్ సేవలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వీటిని త్వరితగతిన పూర్తి చేయడానికి పాఠశాలల ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.



విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్లు, కొత్త నమోదు ప్రక్రియలు విద్యా, సంక్షేమ పథకాల ప్రయోజనాల కోసం కీలకమని వివరించారు. జిల్లాలో ఎస్ ఎస్ ఆర్ ఆధ్వర్యంలో 25 ఆధార్ కిట్లు అందుబాటులో ఉంటుందని అందరూ మండల విద్యాశాఖ అధికారులు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియచేశారు. అలాగే మండల విద్యాధికారుల ( ఎంఈఓస్ ) ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు మరియు ఆధార్ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేసి పెండింగ్ లో ఉన్న డేటా త్వరితగతిన పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రజావాణికి 20.ఫిర్యాదులు.

నారాయణపేట ప్రతినిధి జూన్ 15 ప్రజా జ్యోతి ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను, డి.ఆర్.ఓ.రాజేశ్వరి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మక్తల్ మున్సిపల్ కమిషనర్ ఎస్సీ హాస్టల్ తనిఖీ చేయాలని ఆదేశించారు. స్కూల్స్, రెసిడెన్షియల్ హాస్టల్, కళాశాల లు ప్రారంభం అయినందున వాటిని తనిఖీ చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు ఆహార నాణ్యత పై రిపోర్ట్ ఇవ్వాలన్నారు. సర్ స్టార్ట్ అవుతున్నది న్యూ రోల్ నమోదు తయారు చేయాలన్నారు. బిఎల్ఓ లకు సంబంధించిన శిక్షణ ఇవ్వాలన్నారు. వీఐపీ లిస్టు తయారు చేయాలని, హౌసింగ్ రివ్యూ నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు





## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం సహించం : అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్, జూన్ 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను శ్రద్ధగా విని, ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజావాణిలో మొత్తం 119 వినతులు స్వీకరించినట్లు



అధికారులు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పలు శాఖల్లో ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, ఎంపీడీఓ కార్యాలయాలు, కలెక్టరేట్ విభాగాల్లో పెండింగ్‌లు అధికంగా ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించి ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. కొన్ని శాఖల అధికారులు ఇప్పటికీ ప్రజావాణి పోర్టల్‌లో లాగిన్ కాలేదని గుర్తు చేసిన ఆయన, సంబంధిత అధికారులు వెంటనే లాగిన్ అయి దరఖాస్తుల పరిష్కార స్థితిని అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణిలో పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాలు, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, విద్య, వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, బీసీ సంక్షేమం, బ్యాంకింగ్, గ్రామీణాభివృద్ధి, పోలీసు, ఎస్సీ సంక్షేమం, గురుకుల విద్య, గిరిజన సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన 119 దరఖాస్తులు స్వీకరించారు.

అంగన్వాడీల బలోపేతం – నషాముక్త్ భారత్‌పై సమీక్ష

ప్రజావాణి అనంతరం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల బలోపేతం, నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం మాట్లాడుతూ జూన్ 13 నుంచి 19 వరకు "అమ్మ మాట – అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల చేరికలను పెంచేందుకు ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. అదేవిధంగా మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా "నషాముక్త్ భారత్ అభియాన్ – వికసిత్ భారత్ కి పహచాన్" కార్యక్రమాన్ని జూన్ 17 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా జూన్ 17న జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పోలీసు, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, విద్య, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరణ చేపట్టనున్నట్లు తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా "సే నో టు డ్రగ్స్" అంశంపై విద్యార్థులకు వాదోపవాద పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన అవగాహన కార్యక్రమాల్లో అన్ని శాఖల అధికారులు చురుకుగా పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, జడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భారతప్రధాని నరేంద్రమోదీ గారి ప్రభుత్వ 12ఏండ్ల దేశ ప్రగతిపథంలో అభివృద్ధి ప్రస్థానం.

నారాయణపేట ప్రతినిధి జూన్ 15 ప్రజా జ్యోతి మన ప్రియతమ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వ సుపరిపాలన కు 12 ఏండ్ల పూర్తి చెసుకున్న సందర్భంలో బీజేపీ రాష్ట్ర





పార్టీ పిలుపుమెరాకు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘ సభ్యులు సీనియర్ నాయకులు శ్రీ నాగురావు నామాజి గారు సమాజంలో గల ప్రతిష్ఠిత వ్యక్తులతో సంపర్క్ కార్యక్రమంలో భగంగా ఈరోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో శక్తి పీఠం వ్యవస్థాపకులు శాంతానంద పురోహిత్ గారిని వారి తండ్రి జనసంఘ సభ్యులు శ్రీ రామభక్తులు యజ్ఞనారాయణ్ పురోహిత్ గారిని మరియు ఎస్ఎస్ఎస్ సమాజ అధ్యక్షుడు దేవదత్ డగే గరిని దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి విక్సిత్ భరత్ గురించి విష్వసం, అభివృద్ధి, ప్రజా సంక్షేమలతో అన్ని రాష్ట్రాలను సమానముగా సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో దేశాని ముందుకు తిసుకోవెల్తున్నా వారి పరిపాలనగుర్చి వారి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివారించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి 1వ వార్డ్ కౌన్సిలర్ సూతరి సత్య రఘుపల్ రెడ్డి గారు మరియు జిల్లా మిడియా కన్వినార్ కిరణ్ ధగేలతో పాల్గొన్నారు.

# చెరువును చీల్చేస్తున్న మోరం మాఫియా.. అన్నారంలో అర్ధరాత్రి అక్రమ తవ్వకాల దందా..!

**– హిటాచీతో తవ్వకాలు.. ట్రాక్టర్లతో తరలింపు.. జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు**





**పర్వతగిరి, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ చెరువు మరోసారి అక్రమ మోరం తవ్వకాల కేంద్రంగా మారిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో హిటాచీ యంత్రాలను రంగంలోకి దించి, ట్రాక్టర్ల సహాయంతో చెరువులోని మోరంను అక్రమంగా తవ్వి తరలిస్తున్నట్లు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తిగా ఉన్న చెరువును కొందరు అక్రమార్కులు తమ ఆదాయ వనరుగా మార్చుకొని లక్షల రూపాయలు సంపాదిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చెరువు పరిరక్షణ బాధ్యత ఉన్న అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటంతో అక్రమ తవ్వకాలకు మరింత ఊతం లభిస్తోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం పోరాడాల్సిన కొందరు స్థానిక మోట లీడర్లే ఈ అక్రమ తవ్వకాల వ్యవహారంలో చేతులు కలిపారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రజల ఆస్తిని కాపాడాల్సిన వారు అక్రమార్కులకు అండగా నిలవడం పట్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చెరువులో యథేచ్ఛగా మోరం తవ్వడం వల్ల చెరువు నిర్మాణం దెబ్బతినే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ తవ్వకాలకు ఎవరి ఆశీస్సులు? రాత్రి సమయంలో భారీ యంత్రాలు, ట్రాక్టర్లు పనిచేస్తున్నా సంబంధిత శాఖల అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అక్రమ దందా వెనుక ఎవరి అండదండలు ఉన్నాయో గుర్తించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా కర్నె రవీందర్ జన్మదిన వేడుకలు



**వరంగల్ సిటీ, జూన్ 15(ప్రజాజ్యోతి):** రంగశాయిపేట కాలనీల అధ్యక్షుడు, బీజేపీ జిల్లా నాయకుడు కర్నె రవీందర్ 50వ జన్మదిన వేడుకలను సోమవారం 43వ డివిజన్ వినాయక్ నగర్ కాలనీలోని ఫ్రీడమ్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుతూ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం సమీప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తన 50వ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. నా పుట్టినరోజును ఆర్భాటాలకు దూరంగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ కోసం హరిత హారం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగసాయిపేట కాలనీల గౌరవాధ్యక్షుడు జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఉల్ఫత్, కోశాధికారి నాగవల్లి శ్రీనివాస్, వినాయక్ నగర్ కాలనీ అధ్యక్షుడు సుభాష్ రావు, గణేష్ నగర్ కాలనీ అధ్యక్షుడు మిరియాల శ్రీనివాస్, కోటగిరి వీరన్న, తెలంగాణ కాలనీ అధ్యక్షుడు పెద్ది ఎల్లయ్య, బెస్తం చెరువు కాలనీ అధ్యక్షుడు క్రాంతి, సత్యసాయి నగర్ కాలనీ అధ్యక్షుడు తరగల శ్రీధర్, శ్రీరాం నగర్ కాలనీ అధ్యక్షుడు నిమ్మల సదానందం యాదవ్ పాల్గొన్నారు. అలాగే కాలనీల పెద్దలు వడ్డిచెర్ల ప్రసాద్, ప్రాణాధరావు, రంగరాజ్ కుమార్, రాకేష్, మాల్యాద్రి, శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, మహిళలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట, జూన్ 15, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖల మంత్రి భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు సోమవారం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రగతిలో ఆయన నాయకత్వం మరింత స్ఫూర్తిదాయకంగా కొనసాగాలని పేర్కొన్నారు. అలాగే భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**– సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 15 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ నెల 20వ తేదీన జూన్ నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారానికి కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి. కన్నయ్య లాల్ సూచించారు. న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్ తో సోమవారం వేరు వేరుగా సమావేశాన్ని నిర్వహించారు. కేసుల పరిష్కారంలో రాజీ మార్గాన్ని ప్రోత్సహించాలని వారు అన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో కేసులోని ఇరువర్గాలవారు స్నేహపూర్వక వాతావరణంలో తమ కేసులను పరిష్కారం చేసుకుంటే విలువైన సమయం, డబ్బులు వృధా కావని, మనశాంతిని పొందవచ్చని వారు పేర్కొన్నారు.సివిల్ కేసుల్లో రాజీ పడ్డవారికి కోర్టు ఫీజు కట్టినచో, తిరిగి ఇవ్వబడుతుందని జడ్జి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, న్యాయవాదులు భూక్యా రమేష్ నాయక్, మొయినుద్దీన్, సంధ్య, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణించు వరుణ దేవా... వాన కోసం రైతన్న ఆర్తనాదం!





**– ఆకాశం వైపు రైతన్న చూపులు.. కన్నీటి గాథగా మారిన ఖరీఫ్..!**

**పర్వతగిరి, జూన్ 15 (ప్రజాజ్యోతి) :** వేసవి ముగిసి వానాకాలం ప్రారంభమైనప్పటికీ ఆశించిన మేర వర్షాలు కురవకపోవడంతో వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని రైతన్నలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే వ్యవసాయ పనులకు సిద్ధమై, పొలాలను దున్ని, దుక్కులు పూర్తి చేసిన రైతులు ఇప్పుడు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. జూన్ మధ్యకు చేరుకున్నప్పటికీ సరైన వర్షాలు కురవకపోవడం రైతుల్లో నిరాశను కలిగిస్తోంది. మండలంలోని పర్వతగిరి, అన్నారం, కల్లెడ, కొంకపాక, ఏనుగల్, దౌలత్‌నగర్ తదితర గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సాగు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. బ్యాంకులు, ప్రైవేట్ అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తుండగా, ప్రకృతి మాత్రం కరుణించకపోవడం వారి ఆందోళనను మరింత పెంచుతోంది. కొంతమంది రైతులు వాతావరణ శాఖ అంచనాలను నమ్మి ముందస్తుగా మొక్కజొన్న, పత్తి, కంది, పెసర తదితర పంటల విత్తనాలు వేశారు. విత్తనాలు వేసిన తర్వాత తగినంత వర్షపాతం లేకపోవడంతో అవి మొలకెత్తకపోవడం, మొలకెత్తిన చోట ఎండిపోవడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో మళ్లీ విత్తనాలు వేయాల్సి వస్తే అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సాగు వ్యయం అమాంతం పెరిగిపోయింది. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు పెరగడంతో పాటు కూలీల కొరత కారణంగా వ్యవసాయం భారంగా మారింది. ఈ పరిస్థితుల్లో వర్షాలు లేకపోతే పెట్టుబడులు మొత్తం వృథా అయ్యే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాలు, కరువు పరిస్థితులతో నష్టాలు చవిచూసిన రైతాంగం ఈసారి అయినా మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆశిస్తోంది. మరోవైపు మండలంలోని అనేక చెరువులు, కుంటలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నీటితో నిండలేదు. భూగర్భ జలాలు కూడా తగ్గిపోవడంతో బోర్లు, బావుల ద్వారా సాగు చేయడం కష్టసాధ్యంగా మారింది. వర్షాలే ప్రధాన ఆధారంగా ఉన్న రైతులకు ప్రస్తుతం వరుణదేవుడి కరుణ తప్ప మరో మార్గం కనిపించడం లేదు. గ్రామాల్లో రైతులు గుమిగూడిన ప్రతిచోటా వర్షాల గురించే చర్చ సాగుతోంది. పొలాలు సిద్ధం చేశాం విత్తనాలు కొనుగోలు చేశాం అప్పులు చేశాం ఇప్పుడు వర్షాలు కురవడమే మిగిలింది. ఈ వారం రోజుల్లో మంచి వర్షాలు పడకపోతే ఖరీఫ్ సాగు ఆలస్యమయ్యే ప్రమాదం ఉంది అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న పర్వతగిరి మండల రైతాంగం ప్రస్తుతం ఆకాశం వైపు ఆశగా చూస్తూ కరుణించు దేవా వరుణదేవా ప్రసన్నం కావాలి రైతన్న కష్టాన్ని గట్టెక్కించాలి అంటూ ప్రార్థనలు చేస్తోంది. మండల వ్యాప్తంగా రైతుల చూపంతా ఇప్పుడు మేఘాల రాకపైనే నిలిచిపోయింది. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.

# మోదీ 12 ఏళ్ల పాలన దేశాభివృద్ధికి స్వర్ణయుగం

**– ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్**



**వరంగల్, జూన్ 15(ప్రజాజ్యోతి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదవీకాలం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని హంటర్ రోడ్‌లో ఉన్న శ్రీ కన్వెన్షన్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ప్రభాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే చర్యలు జరిగాయని, అయితే బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ రాష్ట్ర ప్రభుత్వాన్నీ కూల్చివేసిన దాఖలాలు లేవని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో స్కిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్వచ్ఛ భారత్, డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాలు జాతీయ ఉద్యమాలుగా రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు.

అయోధ్య అభివృద్ధితో పాటు దేశ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. గంగా నది ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు చేపట్టి పలు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడినట్లు తెలిపారు. యోగాను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేసి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తీసుకొచ్చిన ఘనత మోదీదేనన్నారు. ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుని దేశ భద్రతను మరింత బలోపేతం చేశారని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా నిరుపేదలకు గృహాలు అందించడంతో పాటు, 25 కోట్ల మందికి పైగా ప్రజలను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతి కోసం సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు. మామునూరు విమానాశ్రయం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తోందని, అలాగే రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ గుర్తింపు లభించడంలో కేంద్రం కీలక పాత్ర పోషించిందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంతో దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా మీడియా ఇన్చార్జి దశమంత రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, ప్రోగ్రాం కన్వీనర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్, కుసుమ సతీష్, రత్నం సతీష్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరి నాగరాజు, జిల్లా కార్యదర్శులు గోకే వెంకటేష్, పోనుగోటి వెంకట్, అంకాల జనార్ధన్, నోముల రతన్, జిల్లా నాయకులు మాచర్ల దీన్ దయాల్, ఎరుకుల రఘునారెడ్డి, మాదాసు రాజు, బైరీ శ్యాంసుందర్, కూచన క్రాంతి కుమార్ మరియు మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి

# అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి




**– జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి) :** ప్రజావాణిలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.ప్రజా వాణి కార్యక్రమంలో మొత్తం 73 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 21,పెన్షన్ లకు 21,ఇతర శాఖలకు సంబంధించినవి 31 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించిన వారు తమ సమస్య స్థితి గతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరి మితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,డిఆర్ఓ రవి కుమార్,ఆర్డీఓ కృష్ణవేణి,అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన

# పదోన్నతి, బదిలీలు రద్దు చేయాలి





**– కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి పత్రం అందజేత**

**ఏటూరు నాగారం జూన్ 15 ప్రజా జ్యోతి :** ఏటూరునాగారం మండలం మానసపల్లి-1 అంగన్వాడీ కేంద్రానికి నిబంధనలకు విరుద్ధంగా అంగన్వాడీ ఆయాకు పదోన్నతి కల్పించి బదిలీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేసి స్థానిక మహిళలకు న్యాయం చేయాలని కోరుతూ మానసపల్లి గ్రామ ప్రజలు, తల్లుల కమిటీ సభ్యులు గ్రామస్తులు సోమవారం ములుగు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జి ఓ 4 ప్రకారం ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక అర్హులైన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆయాగా కనీసం ఐదు సంవత్సరాల సేవ పూర్తి చేసిన వారికే పదోన్నతి కల్పించాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పక్కనపెట్టి స్థానికేతరులకు అనుకూలంగా పదోన్నతులు, బదిలీలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. గతంలో కూడా నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదిలీలను అప్పటి జిల్లా కలెక్టర్ విచారణ అనంతరం రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ ప్రస్తుతం మళ్లీ అదే తరహాలో నిబంధనలను ఉల్లంఘించి బదిలీలు చేపట్టడం జరుగుతోందని పేర్కొన్నారు. నందమూరి నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఆయా మరణించిన అనంతరం స్థానిక మహిళలకు అవకాశం కల్పించకుండా వెంకటలక్ష్మి అనే మహిళను నియమించి, ప్రస్తుతం ఆమెకు పదోన్నతి కల్పించి మానసపల్లి-1 కేంద్రానికి బదిలీ చేశారని ఆరోపించారు. ఈ విషయమై గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేసి, పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేసినా చర్యలు తీసుకోలేదని తెలిపారు. అందువల్ల మానసపల్లి-1 అంగన్వాడీ కేంద్రానికి జరిగిన బదిలీపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన పదోన్నతి, బదిలీ ఉత్తర్వులను రద్దు చేయాలని, బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. స్థానిక అర్హులైన మహిళలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మానసపల్లి గ్రామ ప్రజలు, తల్లుల కమిటీ సభ్యులు, స్థానిక మహిళలు . గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములకు రక్షణ కల్పించాలి

**– బడే సులోచన పై చర్యలు తీసుకోవాలి**

**ఏటూరు నాగారం జూన్ 15 ప్రజాజ్యోతి :** ఏటూరు నాగారం మండలంలోని ఆకలవారి గణపురం 209 సర్వే నెంబర్లు 1965 నుంచి సాగు చేసుకుంటున్న రైతుల భూముల్లో కొంతమంది ఆదివాసీలు అక్రమంగా కబ్జా చేస్తూ గుడిసెలు వేయడం జరిగిందని ఈ విషయంపై మాకు న్యాయం చేయాలని మాచర్ల వెంకటేశ్వర్లు ఫయాజ్, సరి కొప్పుల శ్రీనివాస్ తదితర రైతులు ఐటిడిఏ పిఓ ను కోరారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పివోకు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బడే సులోచన ఐటిడిఏ ఉద్యోగి అయి ఉండి కూడా భూములు కబ్జా చేస్తూ రైతులను బెదిరింపులకు గురిచేస్తుంది. సులోచనతో పాటు పలకగంగ, బొల్లం సారయ్య, గొంది గౌరమ్మ, శమం తకమణి సభ్యులంతా ముఠాగా ఏర్పడి రైతుల భూముల్లో రాత్రికి రాత్రే షెడ్డు వేసి ఈ భూమి మాదే అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. చుట్టుపక్క మండలాల నుంచి అనేక మంది గిరిజనులను తీసుకొచ్చి ఉద్దేశ పూరకంగానే గిరిజన భవన్లో ఆశ్రమించి వారిని భూముల మీదికి విసుగొలుపుతుందన్నారు. పేదల ఏమైనా మేము ఆ భూములను సాగు చేసుకుంటూ బతుకుతున్నామన్నారు. మా భూములకు రక్షణ కల్పించి మాకు న్యాయం చేయాలని కోరారు. ఐటిడిఏ ఎదుట వారి గోడును వెళ్ల బోసుకున్నారు.

# స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల వద్ద విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వాగతం

**పలుకుతూ ఎస్ ఎస్ స్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల వినూత్న కార్యక్రమం**



**ఏటూరునాగారం జూన్ 15 ప్రజాజ్యోతి :** ఏటూరునాగారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ద్వారం వద్ద నూతన విద్యా సంవత్సరం సందర్భంగా ,పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో సోమవారం 91-92..,2000-01 ఎస్ ఎస్ స్సి బ్యాచ్ ఇదే పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక వినూత్న కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు చేతికి పుష్పాలు అందించి పునఃప్రారంభం సందర్భంగా పాఠశాలకు విచ్చేసిన శుభ తరుణంలో పూర్వ విద్యార్థులు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 91-92 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థి సాయిని మహేశ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువు నాణ్యమైన విద్యను ఉపాధ్యాయులు అందిస్తున్నారని, ఇదే పాఠశాలలో ఎందరో విద్యను నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన సందర్భాలు అనేకం అని, ఇటీవల ఒక విద్యార్థిని జిల్లా ర్యాంకు సాధించడం గొప్ప విశేషం అని అన్నారు. అలాగే ఉపాధ్యాయులు కూడా పిల్లలు కు ప్రభుత్వ విద్యను ప్రేరేపించేలా తల్లిదండ్రులకు తమ వంతు సూచనలు చేయాలని కొనియాడారు. విద్యార్థులకు సూచనలు ఇస్తూ పాఠశాల పునఃప్రారంభం రోజునే వచ్చినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ,, మీ తోటి వారిని కూడా స్థానిక పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సాంబశివరావు, పూర్వ విద్యార్థులు సాయిని మహేష్, సింధు,బొడ సారయ్య, గంజి రమేష్, చిదరాల హేమ సుందర్, మోడెం చందు,చెన్న తిరుపతి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో - నులిపురుగుల నివారణపై ప్రత్యేక దృష్టి

**– అన్ని శాఖల సమన్వయంతో ప్రతి చిన్నారికి సేవలు అందేలా చర్యలు**

**– జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 15, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో పల్స్ పోలియో, స్టాప్ డయేరియా క్యాంపెయిన్, జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయా కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ట్రాన్సిట్ పాయింట్లతో పాటు అన్ని పోలియో కేంద్రాల్లో పిల్లలకు చుక్కలు వేయాలని ఆదేశించారు. జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డయేరియా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచడంతో పాటు విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాం కుమార్ మాట్లాడుతూ, జూన్ 28న జిల్లాలోని 84,298 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 472 పోలియో బూత్‌లు, మొబైల్ బృందాలు, ట్రాన్సిట్ పాయింట్లు, అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.జూన్ 15 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే జూలై 13, 20 తేదీల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించి ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

## కార్పొరేట్ కళాశాలలో ఉచిత ప్రవేశాలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక

మోత్కూరు, జూన్ 15 (ప్రజా జ్యోతి): పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన పేద గ్రామీణ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన డిఆర్డిఏ పథకంలో భాగంగా న్యూ శ్రీ చైతన్య , ఎస్సార్ , ఆల్ఫా జూనియర్ కాలేజ్ లాంటి వివిధ కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పది మంది విద్యార్థులు ఎంపికయ్యారు. సోమవారం ప్రధానోపాధ్యాయులు అరవిందరాయుడు విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మోత్కూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించి కార్పొరేట్ కళాశాలలో సీట్లు పొందడం జరుగుతుందని అన్నారు. పాఠశాలకు చెందిన కొక్కుల ఉష్రశ్రీ ట్రిబుల్ ఐటీ బాసరలో ప్రవేశం పొందడం అభినందనీయమని అన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



## కుడి కాలువ తాగునీటి విడుదల నిలిపివేత

### కాలువ ద్వారా 10 టీఎంసీల నీటి విడుదల పూర్తి
### నీటిపారుదల శాఖ డీఈ మురళీధర్ వెల్లడి

నాగార్జునసాగర్ జూన్ 15 ప్రజా జ్యోతి: నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా తాగునీటి విడుదల సోమవారం తో మూసివేశారు,సాగర్ ఆయకట్టు పరిధిలోని ప్రజల తాగునీటి అవసరా లను తీర్చడం కోసం మే 26వ తేదీన అధికారులు కుడి కాలువకు నీటిని విడుదల చేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం గత 20 రోజుల పాటు ఈ నీటి



విడుదల నిరంతరా యంగా కొనసాగింది,ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,ఆయకట్టు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కుడి కాలువ ద్వారా మొత్తం 10 టీఎంసీల నీటిని దిగువకు వదిలినట్లు వారు పేర్కొన్నారు.షెడ్యూల్ ప్రకారం నీటి విడుదల ప్రక్రియ పూర్తి కావడంతో సోమవారం కాలువకు నీటి సరఫరాను నిలిపివేశారు,కాలువ వెంబడి నీటి వృథా కాకుండా,క్షేత్రస్థాయిలో ప్రజలకు, నీరు సద్వినియోగం అయ్యేలా అన్ని రకాల ముందస్తు చర్యలు తీసుకున్నామని వారు వివరించారు. నీటిముగింపు కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈ టి.మురళీధర్ ,ఏఈఈ సుధా,డ్యామ్ సిబ్బంది యాంపల్లి రమణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే మన అందరి బాధ్యత

### మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్

గరిడేపల్లి,జూన్ 15 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే మన అందరి బాధ్యత అని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ అన్నారు. సోమవారం 2026-27 విద్యా




సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల గరిడేపల్లి నందు పునః ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.పాఠశాల ప్రాంగణాన్ని మామిడి తోరణాలు, రంగు కాగితాలతో అందంగా అలంకరించి విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మరియు గ్రామ సర్పంచి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన సూచించారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మాతంగి సంజీవ,ఏఏపీసీ చైర్మన్ సిహెచ్ రమణ,ఇంచార్జ్ సాయిల్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం హైమావతి, పాఠశాల ఉపాధ్యాయులు సునీల రాణి, సత్యనారాయణ,ఖాజా మోహినుద్దీన్, శోభన,భాగ్యలక్ష్మి ,ధనలక్ష్మి ,నాగేందర్, పిడి హుస్సేన్ దీప్తి,కిషోర్ బాబు, సౌజన్య,సిఆర్పిలు రామకృష్ణ,అశోక్ కుమార్,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల విద్యాభ్యాసానికి శ్రీకారం..

### బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా అక్షరాభ్యాస వేడుకలు

ఆత్మకూర్ ఎం జూన్ 15 (ప్రజా జ్యోతి): ఆత్మకూర్ మండల కేంద్రంలో బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం నూతనంగా పాఠశాలలో చేరే విద్యార్థుల కోసం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యాదగిరి గుట్ట దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పూర్ణ చందర్ రాజు హేమలత రాజు, ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి మాట్లాడుతూ.. నూతనంగా పాఠశాలలో చేరే చిన్నారులకు సరస్వతి మాత అనుగ్రహం కలగాలని ప్రతి సంవత్సరం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.




## అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమంతో చిన్నారుల విద్యాభివృద్ధికి పునాది

మునగాల, జూన్ 15 (ప్రజాజ్యోతి): జూన్ 13 నుంచి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "అమ్మ మాట – అంగన్వాడీ బాట" ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కోదాడ ప్రాజెక్టు పరిధిలోని మాధవరం సెక్టార్‌లో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషకాహారం ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాధవరం సెక్టార్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జీఆర్-1 ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ కోట సూర్యకళ మాట్లాడుతూ, 3 నుంచి 6 సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాలకు తప్పనిసరిగా పంపించాలని తల్లులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం వంటి సృజనాత్మక కార్యక్రమాల ద్వారా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల చిన్నారుల్లో నేర్చుకునే ఆసక్తి పెరగడంతో పాటు మానసిక, శారీరక, సామాజిక,



భావోద్వేగ వికాసం సమగ్రంగా జరుగుతుందని వివరించారు. చిన్ననాటి విద్య పిల్లల భవిష్యత్ విద్యాభ్యాసానికి బలమైన పునాది వంటిదని, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ప్రీ-స్కూల్ విద్య ద్వారా పిల్లలు ప్రాథమిక పాఠశాల విద్యకు సులభంగా అలవాటు పడతారని చెప్పారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ఆరోగ్య సేవలు, ఎదుగుదల పర్యవేక్షణ వంటి సౌకర్యాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారి అంగన్వాడీ సేవలను పొందేలా ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎంఎస్సీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ప్రీ-స్కూల్ పిల్లల తల్లులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా తల్లులకు అంగన్వాడీ సేవల ప్రాముఖ్యత, బాలల పోషణ, ఆరోగ్య సంరక్షణ, ప్రీ-స్కూల్ విద్య అవసరంపై అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రంలో చేరేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## జర్నలిజానికి వన్నె తెచ్చేలా పనిచేయాలి : ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్

### నిర్భయంగా నిజాలు వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టు వాసుకు జన్మదిన శుభాకాంక్షలు

కోదాడ టౌన్, జూన్ 15 (ప్రజా జ్యోతి): పేద, మధ్యతరగతి కుటుంబంలో పుట్టి జర్నలిజంపై ఆసక్తితో పలు పత్రికల్లో పనిచేస్తూ ప్రస్తుతం దిశ పత్రిక కోదాడ ఆర్సీగా బాధ్యతలు నిర్వహిస్తున్న వాసు అభినందనీయుడని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. సోమవారం కోదాడలో వాసు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాసు నిత్యం వార్తల పట్ల అంకితభావంతో పనిచేస్తూ సూర్యకిరణాల వేగంతో సమాచారాన్ని సేకరించి ప్రజల ముందుకు తీసుకువస్తున్నారని కొనియాడారు. నిజాలను నిర్భయంగా రాస్తూ కోదాడ ప్రాంతంలో జర్నలిజానికి చైతన్యం తీసుకువస్తున్నారని ప్రశంసించారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచే జర్నలిజం సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. వాస్తవాలను వెలుగులోకి తేవడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని, అవినీతిని అరికట్టడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా పనిచేస్తే ప్రజాస్వామ్య విలువలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు.వాసు మరింత పరిజ్ఞానం సంపాదించి జర్నలిజం రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సమాజంలో విశిష్ట గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, పాత్రికేయులు, అభిమానులు పాల్గొని వాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రావెళ్ళ కృష్ణారావు, షేక్ షరీఫ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవల్లి బాల్రెడ్డి, జూలూరు బసవయ్య, బండి శ్రీనివాస్, మైలారం శెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులను ఆశీర్వదించి ఆహ్వానం పలికిన ఉపాధ్యాయులు

మోత్కూరు, జూన్ 15 (ప్రజా జ్యోతి): మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వినూత్నమైన రీతిలో పాఠశాలను సోమవారం ప్రారంభించారు. నూతన విద్యా సంవత్సరం విద్యార్థుల జీవితాలలో జ్ఞాన జ్యోతులు వెలగాలని చిన్నారులను



హారతులతో, అక్షింతలతో ఆశీర్వచనం పలికి తరగతి గదిలోకి ఉపాధ్యాయులు ఆహ్వానించారు. అందంగా అలంకరించిన పాఠశాల ప్రాంగణంలో సరస్వతీ మాతకు జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులందరినీ మంగళ వాయిద్యాల మధ్య తరగతి లోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచి అంతటి భగవంతు గ్రామంలోని బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని కోరినారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మిడిదొడ్డి శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ, ప్రశాంతి, నికిత, స్వాతి, గ్రామ పెద్దలు యువకులు, సమబావన సంఘ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 32 ఏళ్లుగా సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి

గరిడేపల్లి,జూన్ 15(ప్రజా జ్యోతి): అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయ సాధనే ఎమ్మార్పీఎస్ ప్రధాన లక్ష్యమని సంస్థ చేపట్టిన "గో టు విలేజ్" కార్యక్రమాన్ని కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెంకట్రాంపురం గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండ్ల నరేష్ మాదిగ,ఉపాధ్యక్షుడు రాయబారపు వీరయ్య,ప్రధాన కార్యదర్శి బండ్ల వేణు,కోశాధికారి బండ్ల యోగానందం,ప్రచార కార్యదర్శి బొజ్జ వెంకటేష్,సోషల్ మీడియా రాయబారపు సుకుమార్,గౌరవ అధ్యక్షులుగా రాయబారపు శ్రీరాములు,బండ్ల ఆనందరావు, రాయబారపు శ్రీను,సలహాదారులుగా రాయబారపు సురేష్,బండ్ల ప్రభాకర్, రాయబారపు రామకృష్ణ లను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమం బలపడిందని,రానున్న రోజుల్లో కూడా బహుజన వర్గాల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు. 32 ఏళ్లుగా సామాజిక న్యాయమే లక్ష్యంగా ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచింది.ఎస్సీ వర్గీకరణ సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టి సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు.వెనుకబడిన వర్గాలకు సమాన



అవకాశాలు,గౌరవప్రద జీవనం కల్పించడమే ఎమ్మార్పీఎస్ ప్రధాన ఆశయమని తెలిపారు.ఉద్యమం ద్వారా అణగారిన వర్గాల సమస్యలు ప్రభుత్వ దృష్టికి వచ్చాయని,వారి హక్కుల సాధన కోసం భవిష్యత్తులో మరింత బలంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుదబక్షిపల్లి భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మర్రిగూడ, జూన్ 15(ప్రజాజ్యోతి): మర్రిగూడ మండలం పరిధిలోని కుదబక్షిపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం రోజు ఎన్నుకున్నారు. గ్రామ పరిధిలోని భవన నిర్మాణ రంగానికి చెందిన కార్మికుల సంక్షేమం, పరస్పర సహకారం ధ్యేయంగా ఈ నూతన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు.కార్మికుల సమక్షంలో ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో సంఘం నూతన అధ్యక్షుడిగా గందు సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా చింతల నిరంజన్, కార్యదర్శిగా కూర శ్రీనివాస్



ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా చింతల శీను,మాధగోని రాములు,పోతురాజ్ కృష్ణయ్య,యాట యాదగిరి,మును కుంట్ల,మహేష్ ,నిమ్మ శ్రీధర్ రెడ్డి,కందుకూరి యాదయ్య రాజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు.ఈ నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమంలో సంఘం సభ్యులైన కూర రాజు, నరసింహ, రాజు, గిరి, మైముద్, శంకర్, శ్రీరామ శంకర్, లింగస్వామి, జంగిలి లింగస్వామి, హరీష్, శివ, శ్రీకాంత్, బుగ్గయ్య, రాజు, రమేష్, నాగేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

కోదాడ టౌన్, జూన్ 15 (ప్రజా జ్యోతి): సమాజంలో రోజురోజుకూ వయోవృద్ధులపై జరుగుతున్న దాడులు, వారి పట్ల చూపిస్తున్న నిరాదరణ తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అఖిలభారత సీనియర్ సిటిజన్స్ సమాఖ్య కార్యవర్గ సభ్యులు రావేళ్ల సీతారామయ్య పేర్కొన్నారు. ప్రపంచ వయోవృద్ధుల నిరాదరణ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డం నరసయ్య ఆధ్వర్యంలో సోమవారం ఆర్డీవో సూర్యనారాయణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడు తూ వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నబిడ్డలే తల్లిదండ్రులను నడిరోడ్డుపై వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల ఆదరణ కరువై ఎంతోమంది వృద్ధులు దిక్కుతోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ జీవితాన్ని వెళ్లదీస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వృద్ధుల హక్కులను కాపాడటంతో పాటు వారికి రక్షణ కల్పించేందుకు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ అధ్యక్షులు గడ్డం నరసయ్య, ప్రధాన కార్యదర్శి మల్లెంపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, బండారు రంగారావు, జానయ్య, పొట్ట జగన్మోహన్ రావు, ఓరుగంటి సత్యనారాయణ,వీరబాబు, రంగారావు,బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 4రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నార్కట్ పల్లి, జూన్ 15 ( ప్రజా జ్యోతి): సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ రాష్ట్ర మహాసభల పోస్టర్ నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దులు మాట్లాడుతూ... ఈనెల 20వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలతో భారీ బహిరంగ సభ జరుగుచున్నదని అన్నారు. తెలంగాణలో వ్యవసాయ కూలీలు రెండు రెక్క లే ఆస్తిగా నమ్ముకున్నారు చెమట చుక్కలే పెట్టుబడిగా గొడ్డు చాకిరి చేసి మొత్తం సమాజానికి తిండిని అందిస్తున్నారు. అలాంటి కార్మిక వర్గానికి రోజురోజుకు భారతదేశంలో ఉన్నవాళ్లు లేనివారు అని విభేదాల వల్ల లేని వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది వ్యవసాయ కార్మికులకు అండగా ఉన్న గ్రామీణ జాతీయ ఉపాధి



హామీ పథకాన్ని రద్దుచేసి కొత్తగా తెచ్చిన విజ్జి రాంజీ చట్టాన్ని రద్దు, విద్యుత్తు విపత్తు సవరణ బిల్లు రద్దు చేయాలని కోరారు. ఈ నెల 20న మహబూబ్ నగర్ లో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బహిరంగ సభ 21,22 ప్రతినిధుల సభ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్ వీరితో పాటు కేంద్ర రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని కాబట్టి వ్యవసాయ కూలీలు, రైతులు కార్మికులు, తెలంగాణ ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు జాల యాదమ్మ, గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి, ప్రజానాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షుడు ఆమనగంటి ఐలయ్య,మాజీ వార్డ్ మెంబర్ అర్దం శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రతినిధులు

● ఎరువుల సరఫరా పరిమితి పై విన్నపం



**నిజామాబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి )జూన్ 15**
నిజామాబాద్ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూమారెడ్డి, శేఖర్ ల నేతృత్వంలో సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఎరువుల సరఫరా, ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి పరిచయం చేసుకున్నారు. యూరియా, ణ్యూా సరఫరా పరిమితి పెంచాలని తదితర అంశాలపై ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆ దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలో నకిలీ బెడదను అరికట్టేందుకు కృషి చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలలో పుస్తకాలు
## పంపిణీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్



**రెంజల్, జూన్ 15(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలం నీలా పేపర్ మిల్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పాఠశాలల పున ప్రారంభోత్సవ పర్వదినాన ప్రభుత్వం పంపిణీ చేపట్టే పాఠ్య పుస్తకాలను స్థానిక గ్రామ సర్పంచ్ జుబేర్ హైమద్, ఉప సర్పంచ్ అఫ్జల్, అధ్యక్షతన విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుబర్ హైమద్, ఉప సర్పంచ్ అఫ్జల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల పై ప్రత్యేక శ్రద్ధ వహించి సకల సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తుకు తోడ్పడాలని గుర్తు చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యాసం అవలంబిస్తున్న విద్యార్థిని విద్యార్థుల ను దృష్టిలో పెట్టుకొని ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు రెండు జతలు దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, స్కూల్ పరిధిలో క్రీడా మైదానం, తదితర సదుపాయాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ ప్రజల తరపున ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు ముఖిత్, నసీర్ విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు,తదితరులు ఉన్నారు.

### కోటగిరి మండల కేంద్రంలోలోని శ్రీ విఠలేశ్వర
## ఆలయంలో అఖండ హరినామ సప్త సమాప్తి





**కోటగిరి, జూన్ 15, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ విట్టలేశ్వర ఆలయంలో జ్యేష్ఠ అధికమాస సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించిన అఖండ హరినామ సప్తను సోమవారం నాడు భజన కీర్తనలతో సమాప్తి నిర్వహించారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు ఆలయ కమిటీ కట్టు మోహన్ సెట్, కట్టు నాగేష్, సంతోష్, ఆలయ కమిటీ సభ్యులచే వివిధ గ్రామాల నుంచి వచ్చిన వర్కారులకు సత్కరించారు వారికి అందించారు ఈరోజు ఆఖరి రోజున సప్త సమాప్తి సందర్భంగా సాయంత్రం సమయంలో గావు పల్లకి ద్వారా పాండురంగని పాధకలతో గ్రామం మొత్తం ముత్తయిదువాలు మంగళ హారతులతో తలపై నీటి కడవలతో గావ్ పర్ దక్షిణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన వర్కర్లు, భక్తులు, శ్రీ విట్టలేశ్వర ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పోతంగల్ మండల టిఆర్ఎస్ పార్టీ
## నాయకులు డాక్టర్ ఎమ్మే హకీమ్ ఘనంగా జన్మదిన వేడుకలు



**కోటగిరి, జూన్ 15, ప్రజా జ్యోతి.**
కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల్లో టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ జన్మదిన వేడుకలను పొతంగల్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గురించి మాట్లాడుతూ డాక్టర్ అయినా గాని జల్లపల్లిలో పుట్టిన గ్రామానికి ఎన్నో రకాలుగా సేవలందించి గ్రామస్తులను నెప్పుందించారు ఎవరైనా వెళ్లి నా సమస్య ఎలా ఉందంటే క్షణాల్లో తీర్చే అతను గొప్పతనాన్ని చాటుకున్నారు రంజాన్ మాసంలో పేదవారికి వివిధ గ్రామాలలో రంజాన్ తోఫాగా బట్టలను పంపిణీ చేశారు. గ్రామంలో స్కూల్లో కూడా పెట్టే మీన్స్ పిల్లలకు సక్రమంగా



చేయటం లేదని ఆయన కూడా తన వంతు ఆర్థిక సాయం అందించారు నేను పుట్టిన గ్రామానికి ఎంత సేవ చేసినా తక్కువనేనని ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో కోటగిరి టిఆర్ఎస్ నాయకులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 93 దరఖాస్తులు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 15. (ప్రజాజ్యోతి)**
జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 93 దరఖాస్తులు వచ్చాయని భూ సమస్యలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, గృహాలు, రెవెన్యూ , ఇతర శాఖలకు సంబంధించిన వినతులు ప్రజలు సమర్పించారు.అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, ఎన్ వి గిరి, జెడ్పి సీఈవో చందర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రిని, పిసిసి అధ్యక్షున్ని విమర్శించే స్థాయి
## ప్రశాంత్ రెడ్డిది కాదు: ఆయన స్థాయి మరిచి మాట్లాడుతున్నారు

● బాధ్యతలేని ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి మొదటి స్థానంలో ఉంటాడు

● బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్



**ప్రజాజ్యోతి, బాల్కొండ జూన్ 15**
10 సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వివిధ హోదాలలో పనిచేసిన ప్రశాంత్ రెడ్డికి కమిషన్లు వస్తే తప్ప ఏ పని చేయని అలవాటు ఉంది.ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఆయనకు కనీస బాధ్యత కూడా లేదు. ప్రశాంత్ రెడ్డి ఏనాడు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఈ సమస్య ఉందని అధికారులకు చెప్పలేదు హైదరాబాదులో సెక్రటేరియట్ వెళ్లి నియోజకవర్గానికి ఈ పని కావాలి ఈ పని పెండింగ్ లో ఉందని ఏనాడు అడగలేదు. ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గారికి కనీస బాధ్యత లేదా ? ప్రశాంత్ రెడ్డి గారికి ఏదైనా పని చేస్తే కమిషన్ రావాలి కమిషన్ లేనిదే పనిచేయని సంస్కృతి ఆయనది.భీంగల్ లో వంద పడకల ఆసుపత్రి పూర్తికాకపోవడానికి కారణం ప్రశాంత్ రెడ్డి గారే 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఆసుపత్రిని పూర్తి చేయలేదు బిల్లులన్ని పెండింగ్ లో పెట్టి అభివృద్ధి చేస్తున్న అంటూ మభ్యపెట్టారు.మా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేస్తామని చెప్పారు.అవును తప్పకుండా వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.మీరు పెండింగ్ లో పెట్టిన ఆసుపత్రి బిల్లులని క్లియర్ చేస్తున్నాం, పనులు జరుగుతున్నాయి తప్పకుండా పూర్తవుతాయి. ఎన్నికల సందర్భంగా ప్రజలకు బడ్జెట్ లేని గృహలక్ష్మి పేరు మీద ఇండ్లకు తప్పుడు ధ్రువపత్రాలు ఇచ్చి మభ్యపెట్టినట్లు,కుల సంఘాలకు ఇష్టం వచ్చినట్లు భవన నిర్మాణాల కొరకు బడ్జెట్ లేని పత్రాలు ఇచ్చి మభ్యపెట్టినట్లు భీంగల్ మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కు కూడా ఎటువంటి బడ్జెట్ అలోకేషన్ లేకుండా ఎన్నికల స్టంట్ కొరకు మంజూరు చేసినట్లు చేసి పనిచేయించారు. కనీసం దానికి బడ్జెట్ కూడా ప్రతిపాదించలేదు ఆ పని ఏవిధంగా జరుగుతుందో ప్రశాంత్ రెడ్డి చెప్పాలి.ఈ విధంగా ప్రజలను, కుల సంఘాలను,భీంగల్ పట్టణ ప్రజలను మోసం చేసిన చరిత్ర ప్రశాంత్ రెడ్డి గారిది.పది సంవత్సరాలు అధికారంలో ఉండి భీంగల్ లో బస్ డిపోను తెరవలేదు ఎన్నికల సమయంలో బస్టాండ్ కు రంగులు వేసి ఆర్మూర్ నుంచి నాలుగు బస్సులు తెచ్చి పార్కింగ్ చేసి ఒక కంట్రోలర్ను పెట్టి బస్ డిపో తెరిపించాను అని చెప్పారు.వారు అధికారంలో ఉన్నప్పుడు భీంగల్ బస్ డిపో కొరకు ఎన్ని బస్సులను కేటాయించారో ప్రొసిడింగ్ కాపీని ప్రశాంత్ రెడ్డి గారు చూపించాలి.భీంగల్ బస్ డిపో తెరిపిస్తామని నేను ఏనాడూ హామీ ఇవ్వలేదు ప్రాక్టికల్ గా వర్కౌట్ కానప్పుడు ప్రజలను మభ్య పెట్టడం తప్పుదోవ పట్టించడం నా మరియు కాంగ్రెస్ పార్టీ నైజం కాదు.గత ప్రభుత్వం అరకొర నిధులను మంజూరు చేసి భీంగల్ పట్టణాన్ని అభివృద్ధిలో వెనుకకు నెట్టింది కానీ ఇప్పుడు ఈ ప్రజా ప్రభుత్వం ద్వార నగరాభివృద్ధి,అమృత్ 2.0,ఖఖీ×ణజ ద్వారా 54 కోట్ల రూపాయలను మంజూరు చేయించి పనులు చేయిస్తున్నాం.యుద్ధం వల్ల దీ ధర పెరిగిపోయినందున పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అయినప్పటికీ కాంట్రాక్టర్లను హెచ్చరించి పనులు చేయకపోతే టెండర్లను రద్దు చేస్తామని చెప్పాం ఇప్పుడు పనులు చేయని కొంతమంది కాంట్రాక్టర్ల టెండర్లను రద్దు చేశాం, పనులు రీటెండర్ చేయిస్తున్నాం.మాది వెనక్కి తగ్గే నైజం కాదు ప్రశాంత్ రెడ్డి గారికి ఏ అనుమానం అవసరం లేదు మీలా తప్పుకొని మేము పక్కకు వెళ్ళలేము కచ్చితంగా ప్రజా ప్రభుత్వం అనుకున్న పనులు చేసి తీరుతుంది.వరదలకు కొట్టుకుపోయిన బ్రిడ్జ్ గురించి ప్రశాంత్ రెడ్డి ఏనాడైనా ప్రభుత్వానికి తెలిపాడా కనీసం జిల్లా కలెక్టర్ గారికి సమస్య గురించి అడిగారా కేవలం ప్రభుత్వాన్ని ఏ విధంగా విమర్శిద్దామని ఆతృత తప్పితే ప్రజల సౌకర్యాలను మెరుగుపరుద్దామన్న ఆలోచనే లేదు. అధికారులతో ఫోన్ లో స్పీకర్ పెట్టి మాట్లాడి సోషల్ మీడియాలో పోస్ట్ చేసుకోవడం తప్పితే ఏనాడైనా చిత్తశుద్ధితో ప్రజల తరపున అధికారులను అడిగింది ఉందా,ఎమ్మెల్యేగా ప్రశాంత్ రెడ్డి గారు ఆయన బాధ్యతను ఆయన సక్రమంగా నిర్వహించాలి.ప్రజలు మిమ్మల్ని ఎమ్మెల్యేగా గెలిపించారు కదా మీకు ఆ బాధ్యత లేదా ఏమైనా కమిషన్లు వస్తే తప్పితే తమరు పని చేయరా అని అన్నారు.

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ఆదేశంతో రైతులకు
## అండగా భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

● రైతులను ఇబ్బందులకు గుర చేస్తున్న యూరియా యాప్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి ● యూరియాను విరివిగా రైతులకు అందుబాటులో ఉంచాలి





**ప్రజాజ్యోతి, భీమ్‌గల్, జూన్ 15**
రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న యూరియా పంపిణీ యాప్‌ను తక్షణమే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న సులభమైన విధానాన్ని పునరుద్ధరించాలని భీమ్‌గల్ మండల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొనకంటి నరసయ్య డిమాండ్ చేశారు. మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు యూరియా యాప్ వల్ల ఇబ్బందులు పడుతున్న రైతన్నలకు అండగా ఉండటానికి సోమవారం భీమ్‌గల్ మండల కేంద్రంలోని సుమంగళి చౌరస్తాలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా దొనకంటి నరసయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి కొత్త కొత్త నిబంధనలతో వారిని మరింత ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. యూరియా పంపిణీ కోసం ప్రవేశపెట్టిన యాప్ రైతులకు ఉపయోగకరంగా కాకుండా భారంగా మారిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్యలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేమి, సర్వర్ సమస్యలు, యాప్ పనిచేయకపోవడం వంటి కారణాలతో రైతులు గంటల తరబడి ఎరువుల కేంద్రాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.పంటకు కావాల్సినంత యూరియా ఇవ్వకుండా సగానికి కుదించి ఇవ్వడం వల్ల రైతుల పంట దిగుబడి ప్రశ్నర్థకంగా మారిందన్నారు.వ్యవసాయ పనులు అత్యంత కీలక దశలో ఉన్న సమయంలో యూరియా కోసం రైతులు కార్యాలయాలు, ఎరువుల దుకాణాల చుట్టూ తిరగాల్సి రావడం దురదృష్టకరమన్నారు. రైతు అవసరాలను దృష్టిలో పెట్టకుండా తీసుకున్న ఈ నిర్ణయం పూర్తిగా రైతు వ్యతిరేకమని ఆయన మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పొందేవారని, ఇప్పుడు యాప్ పేరుతో అనవసరమైన నిబంధనలు విధించి రైతులను మానసికంగా, ఆర్థికంగా వేధిస్తున్నారని ఆరోపించారు.
బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందించడంతో వ్యవసాయ రంగం బలోపేతం అయిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా యూరియా యాప్‌ను వెంటనే రద్దు చేసి, ఎరువుల పంపిణీని పాత విధానంలో కొనసాగించాలని,రైతులకు యూరియా విరివిగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి పోరాటం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేష్, మాజీ జడ్పీటీసీలు చౌటుపల్లి రవి, కౌన్సిలర్లు బొదిరె నరసయ్య, మల్లెల ప్రసాద్, నాయకులు రాజు నాయక్, మూత లింబాద్రి, సిద్ధపల్లి రాములు, సాగర్, తోట లింగం తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని యూరియా యాప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు.



### క్యాసంపల్లి తండాలో ఘనంగా
## "అమ్మ మాట అంగన్వాడీ బాట" కార్యక్రమం

● చిన్నారుల బంగారు భవిష్యత్తుకు అంగన్వాడీలే పునాది ● సర్పంచ్ భూక్య శ్రీనివాస్

● తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యం



**కామారెడ్డి రూరల్ జూన్ 15 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం, క్యాసం పల్లి తండా: గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య, గర్భిణీలు, బాలింతల సంక్షేమం, తల్లిదండ్రుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి చిన్నారుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల అత్యంత ముఖ్యమని అన్నారు. పిల్లల జీవితానికి తొలి పాఠశాల కుటుంబమే అయినప్పటికీ, వారి సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు కేవలం పోషకాహారం మాత్రమే కాకుండా, ఆటల ద్వారా విద్య, మానసిక వికాసం, పరిశుభ్రత అలవాట్లు, సామాజిక విలువలు కూడా నేర్పిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రతి తల్లి తన బిడ్డను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని, పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సుకన్య తల్లులకు చిన్నారుల పోషకాహారం, సమతుల ఆహారం ప్రాముఖ్యత, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాలింతల ఆరోగ్య సంరక్షణ, చిన్నారులకు సమయానికి టీకాలు వేయించడం, వ్యక్తిగత పరిశుభ్రత, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే సేవలపై విస్తృతంగా వివరించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు ప్రభుత్వం చేపడుతున్న "అమ్మ మాట -- అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని అభినందిస్తూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు చిన్నారుల ఆరోగ్యాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఇటువంటి అవగాహన కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్ సుకన్య, ఆయా, విద్యార్థుల తల్లులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, అంగన్వాడీ సేవల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాలతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

### మాందాపూర్
## జెడ్‌పిహెచ్ఎస్‌లో పాఠ్య పుస్తకాల పంపిణీ



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 15**
బీబీపేట మండలంలోని మాందాపూర్ గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభం సందర్భంగా సర్పంచ్ హరీష్ యాదవ్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారయ్య, పంచాయతీ సెక్రెటరీ గంగూబాయి, ఉప సర్పంచ్ సంతోష్, పాఠశాల చైర్మన్ చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ హరీశ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు సమాజ అభివృద్ధికి పునాదులుగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం ప్రజా ప్రభుత్వం అందజేస్తుందని అలాగే మెరుగైన సౌకర్యాలు కల్పించబడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని,విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు నైతిక విలువలను కూడా నేర్చుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ హరీష్ యాదవ్, ఉప సర్పంచ్ సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సారయ్య, గ్రామ సెక్రెటరీ గంగుబాయి, పాఠశాల చైర్ పర్సన్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం

● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 15:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం అని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 82 దరఖాస్తులు స్వీకరించి పరిష్కరించడానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యలు పరుష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తులు జాప్యం చేయకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. వచ్చే సోమవారం వరకు వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తులు అన్ని శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిష్కారంలో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# రాయిన్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులు వెంటనే చేయాలి

- రైతులకు సాగునీరు అందించండి
- రాయిన్‌పల్లి ప్రాజెక్టు మరమ్మతులపై బీఆర్ఎస్ ఆందోళన
- రాయిన్‌పల్లి హై లెవల్ కాల్వ ధోని పునరుద్ధరణకు డిమాండ్
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి
- 2,500 ఎకరాల సాగుకు జీవనాడి
- కలెక్టరేట్ ముందు బీఆర్ఎస్ ధర్నా





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 15 :** రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ, లో లెవల్ దెబ్బతిన్న ధోనికి తాత్కాలిక మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు సోమవారం మెదక్ కలెక్టరేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో కురిసిన భారీ వర్షాల కారణంగా మెదక్ మండలంలోని రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ, లో లెవల్ ధోని కొట్టుకుపోయిందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 2,500 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ధోని దెబ్బతిని సంవత్సరం గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ ధోనికి తక్షణమే మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు హై లెవల్ కాల్వ ద్వారా తిమ్మానగర్, మక్తా భూపతిపూర్, గుట్టకిందిపల్లి, శివాయిపల్లి, మల్కాపూర్ తండా, వెంకటాపూర్, కొంటూర్ గ్రామాల రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి వ్యవసాయం సాగు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈ కాల్వ ద్వారా మెదక్ పట్టణ పరిధిలోని గోసముద్రం, పిట్లంబేస్, బంగ్లా చెరువులు కూడా నిండుతాయని వివరించారు. రాయిన్‌పల్లి ప్రాజెక్టు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమా సింగ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బట్టి. జగపతి,కృష్ణారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య,మాజీ వైస్ ఎంపీపీ,మార్గం. ఆంజనేయులు, పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం, ఆర్.కే. శ్రీనివాస్, బీమరి కిషోర్, బీఆర్ఎస్ నాయకులు ఇందాద్ , ఎలక్షన్ రెడ్డి, బాలయ్య, గట్టయ్య, సిద్దిరాములు, చంద్రపాల్, యంబీపూర్. మహేష్, గంగయ్య, సత్య గౌడ్, రవి,శ్రీనివాస్ గౌడ్, మల్లేశం, మోహన్ నాయక్, శ్రీనివాస్, మేకల సాయిలు ,చెన్న గౌడ్ ,యామిరెడ్డి ,సాయ గౌడ్ ,రాజేశ్వరరావు, సాప సాయిలు ,రామచంద్ర రెడ్డి ,నరేందర్ రెడ్డి, శ్రీను నాయక్, శ్రీనివాస్, జగన్ గురుమూర్తి గౌడ్, బద్రి. మల్లేశం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్ ,పడాల శ్రీనివాస్ , ప్రభాకర్ ,స్వామి ,లక్ష్మణ్ ,వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 15:** ప్రమాద వషాత్తు కరెంట్ షాక్ తో ఓ రైతు మృతి చెందాడు. ఈ ఘటన మండలం వరిగుంతం గ్రామానికి చెందిన రైతు కురుమ పోచయ్య (49) సోమవారం ఉదయం తన వ్యవసాయ పొలంలో కరెంట్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికుల వివరాల ప్రకారం.. ఉదయం తుకానికి నీళ్లు పెట్టడానికి పొలం వద్దకు వెళ్లగా తుకం మడి పక్కన ఉన్న సర్వీస్ వైరు తగలడంతో షాక్ కు గురై మరణించాడు. పోచయ్య మరణంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. మృతురాలి భార్య కుర్మ బుజ్జమ్మ తెలిపిన ప్రకారం ఉదయం 7:00 గంటల సమయంలో నా భర్త మా గ్రామ శివారులోని వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి నీళ్లు పారపెట్టి వస్తానని నాతో చెప్పి వెళ్లినాడు తర్వాత ఉదయం అందాజా ఎనిమిది గంటలకు మా పక్కనే భూమి ఉన్న వ్యక్తి కురుమ వినోద్ ఫోన్ చేసి నీ భర్త మీ భూమిలోని బోర్ స్టాటర్ వద్ద స్టార్టర్ డబ్బాను ఓపెన్ చేసి బోర్ స్టార్ట్ చేసే సమయంలో స్టార్టర్ డబ్బాలోని వైరు ప్రమాదవశాత్తు ఎడమ చేయి అరచేయి పై తగిలి అక్కడికక్కడే మరణించినాడని తెలిపాడు.వెంటనే మా కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా కరెంట్ షాక్ తగిలి కాలిన గాయాలు అయ్యి చనిపోయి పడి ఉన్నాడు. నా భర్త భూమిలో ఉన్న బోర్ స్టార్టర్ వద్ద బోరు స్టార్ట్ చేసే క్రమంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలినందు వలన మరణించినాడు.విషయం తెలుసుకున్న ఎస్సై అహ్మద్ మోహినోద్దీన్ ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# అనుమతి లేకుండా అటవీలోకి ప్రవేశించొద్దు

● చట్టాన్ని అతిక్ర మిస్తేచర్యలు తప్పవు ● వన్య ప్రాణులను వేటాడితే శిక్షార్హులు ● అటవీ సెక్షన్ అధికారి మల్లేశం





**కొల్చారం (ప్రజాజ్యోతి )** భవిష్యత్ తరాల కోసం అడవులను పరిరక్షించడం మనందరి భాద్యత అని కొల్చారం అటవీ సెక్షన్ అధికారి మల్లేశం స్పష్టం చేశారు. సోమవారం మండల పరిధిలోనీ చిన్నా ఘన్ పూర్ గ్రామం లో అడవుల సంరక్షణ పై అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా సెక్షన్ అధికారి మాట్లాడుతూ అడవులు మన పర్యావరణానికి, ఆర్థిక వ్యవస్థకు ఎంతో అవసరం, కాబట్టి వాటిని సంరక్షించడం చాలా ముఖ్యం అని తెలిపారు. అటవీ సంరక్షణలో భాగంగా, అడవులను నరికివేయకుండా, చెట్లను నాటడం, అడవులను రక్షించడం, అటవీ ఉత్పత్తులను సరిగా ఉపయోగించడం వంటివి చేయాలన్నారు. అటవీ సంరక్షిస్తే అడవులు గాలిని శుద్ధి చేస్తాయి, వర్షపాతాన్ని పెంపొందిస్తాయి, మట్టి కోతను నివారిస్తాయి మరియు వన్యప్రాణులకు ఆవాసాలను అందిస్తాయన్నారు. అడవులు కలప, ఔషధాలు, ఆహారం వంటి ఎన్నో ఉత్పత్తులను అందిస్తాయన్నారు తద్వారా ప్రజలకు ఉపాధి కల్పిస్తాయన్నారు. అడవులు స్వచ్ఛమైన గాలి, నీరు మరియు ఆహారాన్ని అందిస్తాయి, తద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతా యన్నారు. అటవీ భూమిని ఇతర అవసరాలకు ఉపయోగించకుండా చూడాలన్నారు. కొత్త చెట్లను నాటడం, పాత అడవులను పునరుద్ధరించడంతో కలప, ఇతర అటవీ ఉత్పత్తులను అవసరానికి మించి వాడకుండా ఉండాలన్నారు. అటవీ సంరక్షణకు సంబంధించిన చట్టాలను గౌరవించి వాటిని పాటించాలన్నారు. అటవీ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, బోరు భావులు తవ్వడం, అనుమతి లేకుండా అటవీలోకి ప్రవేశించి చెట్లను కొమ్మలు నరకటం వన్య ప్రాణులను వేటాడం వంటివి చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అవగాహనా లో బిట్ ఆఫీసర్లు గబ్బర్ సింగ్, ధనలక్ష్మి, సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితర రైతులు ప్రజలు ఉన్నారు.

# రక్తదానంలో ఆదర్శమూర్తి.. బాదే పాపారావు

● శాలువాతో సత్కరించిన కమిషనర్ సాయికుమార్



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నర్సాపూర్ పురపాలక కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న బాదే పాపారావును సోమవారం మున్సిపల్ కమిషనర్ సాయికుమార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. 59 సంవత్సరాల పాపారావు ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 సార్లు రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచినందుకు గాను ఈ అభినందన కార్యక్రమం చేపట్టారు. కమిషనర్ మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి మనం చేసే రక్తదానం పునర్జన్మను ఇస్తుందని కొనియాడారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మోతె గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

● గ్రామాల అభివృద్దే లక్ష్యం ● అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు బాగా స్వాములు కావాలి ● మెదక్ ఎంపీ రఘునందన్ రావు





**మిరుదొడ్డి, జూన్ 15,( ప్రజా జ్యోతి ):** గ్రామాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. సోమవారం అక్బర్‌పేట్ భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళా సంఘాల సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.గ్రామానికి చేరుకున్న ఎంపీ రఘునందన్ రావుకు గ్రామ సర్పంచ్ మడ్డి శ్రీనివాస్, బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు ఘన



స్వాగతం పలికారు. అనంతరం మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు తోడ్పడే విధంగా నిర్మించిన నూతన మహిళా సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. మహిళా సంఘాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ఇటువంటి భవనాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థుల భద్రత కోసం నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు భూమి పూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని, విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా నాణ్యమైన విద్య అందించవచ్చని తెలిపారు. పాఠశాలల అభివృద్ధి సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ కుల సంఘాలకు సంబంధించి నిర్మించనున్న సంఘ భవనాలకు శంకుస్థాపన చేశారు. సామాజిక సమైక్యత, పరస్పర సహకారం పెంపొందించడంలో సంఘ భవనాలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. గ్రామాల్లో సామాజిక ఐక్యత బలపడితే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. యువత ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆధునిక జిమ్ సెంటర్‌ను ఎంపీ ప్రారంభించారు. ప్రస్తుతం యువత క్రీడలు, వ్యాయామంపై దృష్టి సారించాలని, ఆరోగ్యమే మహాభాగ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. గ్రామీణ యువతకు నగరాల్లో ఉన్నట్లే ఆధునిక సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, విద్య, ఆరోగ్యం, తాగునీరు, రహదారులు, యువతకు క్రీడా సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడ్డి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట,జూన్ 15 ,(ప్రజాజ్యోతి):** జిల్లాలో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి ఐదేళ్లలోపు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో జరిగిన పల్స్ పోలియో సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. పోలియో కార్యక్రమం విజయవంతానికి గ్రామ, మండల, వార్డు, పట్టణ స్థాయిల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఇంటింటి సర్వే ద్వారా ఐదేళ్లలోపు పిల్లలను గుర్తించి వారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ఫాగింగ్, పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని పేర్కొన్నారు.డెంగ్యూ అనుమానిత కేసులకు ఆర్ఎంపీలు చికిత్సలు అందించకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, రోగులను వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సమావేశం అనంతరం పల్స్ పోలియో, డెంగ్యూ నివారణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. మంగళవారం నిర్వహించే 2కే రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డీఎంహెచ్ఓ డాక్టర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# సమయానికి రాని రెవెన్యూ సిబ్బంది

● పదకొండు దాటినా పత్తా లేని అధికారులు ● ప్రజలకు నిరీక్షణ తప్పని పరిస్థితి





**దౌల్తాబాద్, జూన్ 15 : ( ప్రజా జ్యోతి )** సమయానికి రాని రెవెన్యూ సిబ్బంది 11 దాటిన పత్తాలేని అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సకాలంలో సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేయాల్సి ఉండగా, దౌల్తాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితులు కనిపించాయి. కార్యాలయ విధులు ఉదయం ప్రారంభం కావాల్సి ఉండగా, సోమవారం ఉదయం 11 గంటలు దాటినా పలువురు రెవెన్యూ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది. భూముల సంబంధిత సమస్యలు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, పహాణీలు, ఇతర రెవెన్యూ సేవల కోసం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కార్యాలయం వద్ద గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచే కార్యాలయానికి చేరుకున్న ప్రజలు సిబ్బంది రాక కోసం వేచి చూడాల్సి రావడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్, ముగ్గురు జీపీఓలు, ఒక కంప్యూటర్ ఆపరేటర్ మాత్రమే విధుల్లో కనిపించగా, మిగతా సిబ్బంది సమయానికి హాజరు కాలేదని తెలిసింది. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని పదేపదే ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ఆ లక్ష్యం నెరవేరడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కార్యాలయ సమయాలను పాటించకపోవడం వల్ల ప్రభుత్వ శాఖలపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయాల్లో సిబ్బంది సమయపాలనపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటేనే పరిస్థితుల్లో మార్పు వస్తుందని అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ..

- ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
- ప్రధానోపాధ్యాయులు, గ్రామ సర్పంచ్





**పరిగి, జూన్ 15 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలోనే అత్యున్నత విద్యార్హతలు, సమర్థత, అంకిత భావం తోపాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యా బోధన జరుగుతున్నదని పరిగి మండలంలోని మిట్ట కోడూరు గ్రామ సర్పంచ్ మాణిక్యం అన్నారు. సోమవారం ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు ఉస్మాన్ అలీ అధ్యక్షతన పాఠశాల పునః ప్రారంభ దినోత్సవం, విద్యార్థినీ విద్యార్థులకు వెల్కం డేగా నిర్వహించారు. మొదట ప్రధానోపాధ్యాయులు గాలిలో బెలూన్స్ ఎగరవేసి విద్యార్థినీ విద్యార్థులకు వెల్కం డే సంబరాలను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ పి మాణిక్యం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ అనిత రాణి , గ్రామ ఉపసర్పంచ్ మల్లేశం తో కలిసి విద్యార్థినీ విద్యార్థులకు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఎం నర్సింలు, రాజు, కవిత అలాగే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ వైస్ చైర్మన్, జీవన్గి గ్రామస్తులు



**బషీరాబాద్ జూన్ 15 ప్రజాజ్యోతి :** తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని సోమవారం హైదరాబాదులో బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు, జీవన్గి గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవన్గి గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు, అభివృద్ధి పనులు, గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు ముఖ్యంగా162 సర్వే నంబర్ భూమి పట్టాల గురించి, ఇండ్ల గురించి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఆర్డీవోకు, తహశీల్దార్‌కి ఫోన్లో మాట్లాడడం జరిగింది, గ్రామ సమస్యల పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాలకు అమలుపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డ్ మెంబర్ సంగారెడ్డి, రాజు, యాదవ రెడ్డి, ఆశప్ప, బాలకృష్ణ, నర్సింలు, కాజా మియా, అంజిలప్ప, లక్ష్మయ్య, రాజు, నర్సింలు, నసీర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పీఎల్ గ్లోబల్ సంస్థకు పెట్టుబడుల మద్దతు

**హైదరాబాద్, జూన్ 15 (ప్రజా జ్యోతి) :** లంక ప్రీమియర్ లీగ్(ఎల్ పీఎల్) ప్రమోటర్ సంస్థ ఐపీజీ(ఇన్నోవేటివ్ ప్రొడక్షన్ గ్రూప్ ఎఫ్ జెడ్ ఎల్ఎల్ సీ) అమెరికాకు చెందిన నాస్‌డాక్‌లో నమోదైన సంస్థతో వ్యూహాత్మక విలీనాన్ని పూర్తి చేసి కోట్లాది డాలర్ల నిధుల మద్దతు పొందినట్లు ఐపీజీ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చైర్మన్ అనిల్ మోహన్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్లాష్ స్పోర్ట్స్, మీడియా సీఈఓ బ్రాడ్లీ నాట్రాస్, సంస్థ సీఎఫ్ఓ ఎరిక్ షెర్బ్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఫ్లాష్ స్పోర్ట్స్, మీడియా ఇంక్‌తో జరిగిన ఆల్-స్టాక్ విలీనం ద్వారా ఎల్పీఎల్‌తో పాటు ఇతర టి20 లీగ్‌ల వాణిజ్య హక్కులు నాస్ డాక్ లో నమోదైన యూజీఆర్ వో ప్లాట్‌ఫామ్‌లోకి చేరాయని తెలిపారు. రాబోయే రెండేళ్లలో ఎల్పీఎల్ అభివృద్ధికి 20 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించారు. ఈ పెట్టుబడి ఎల్పీఎల్ వృద్ధికి కీలకంగా మారుతుందని తెలిపారు. ఈ విలీనం పలు క్రికెట్ మార్కెట్లలో కార్యకలాపాల విస్తరణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. దీర్ఘకాలిక వాణిజ్యాభివృద్ధి, స్థిరమైన ఆదాయ మార్గాల నిర్మాణంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఎల్ పీఎల్ ఆరో సీజన్ జూలై 10న ప్రారంభం కానుందని తెలిపారు.

## సర్పంచులకు తొలి వేతనం

- ఐదు నెలల బకాయిలు ఒకేసారి
- హర్షం వ్యక్తం చేసిన సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్



**కొత్తూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి) :** సర్పంచులు గెలిచిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం మొదటిసారిగా వారి ఖాతాలో వేతనాలు జమ చేసిందని ఐదు నెలల బకాయిలు ఒకేసారి విడుదల చేసినందుకు ప్రభుత్వానికి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కో సర్పంచ్కు నెలకు 6500/- చొప్పున మే వరకు గౌరవ వేతనాలు అకౌంట్లో వేసినట్లు ఆయన చెప్పారు. ఆరు నెలల తర్వాత తమ చేతికి తొలి వేతనం అందడంతో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ సంతోషం వ్యక్తం చేశారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మ దిన వేడుకలు



**శేరిలింగంపల్లి, జూన్ 15 (ప్రజా జ్యోతి):** సోమవారంరోజు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా వారి అధికారిక నివాసం అయిన మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ పుట్టిన రోజు వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ,ఐ ఎన్ టి యు సి, లేబర్ సెల్ నాయకులు, నాయకురాలు నల్ల సంజీవ రెడ్డి,వీరమల్ల వీరేందర్ గౌడ్, వుయ్యూరు శ్రీదేవి, ముద్దంగుల తిరుపతి, మాదిరెడ్డి మోహన్ రెడ్డి, వుయ్యూరు రామారావు తదితరులు పాల్గొని వారికి గజమాల వేసి, శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్ఛం లు అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిన్గుర్తి ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ





- ఉదయాన్నే టిఫిన్ మధ్యాహ్నం భోజనం
- బలవర్ధకమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- మండల విద్యాధికారి ఇందు ప్రియ

**తాండూరు జూన్ 15 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం జిన్గుర్తి ప్రాథమిక పాఠశాలలో 2026-2027 విద్యాసంవత్సరానికి గాను ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ చేసే పాఠ్యపుస్తకాలతో పాటు రాత పుస్తకాలను పాఠశాల విద్యార్థులకు తాండూరు మండల విద్యాధికారి ఇందు ప్రియ, స్థానిక ప్రధానోపాధ్యాయుడు నాగప్ప సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న అందరు విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా పాఠ్యపుస్తకాలు,రాత పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. నేటి నుండి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి మంచి విద్యను పొందడంతో పాటు క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థికి ప్రభుత్వం ద్వారా ఉదయాన్నే అల్పాహారము మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి కూడా శక్తివంతమైన ఆహారం అందించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకరం చుట్టబోతుందని చెప్పారు. పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు జయశ్రీ, స్వప్న కుమారి, భాగ్యశ్రీ,భాను ప్రకాష్,నర్సిములు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయాలపై కఠిన చర్యలు






- కలెక్టర్ దీపక్ తివారీ హెచ్చరిక

**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 15(ప్రజా జ్యోతి) :** జిల్లాలో నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఎరువులు, విత్తనాల విక్రయాల నియంత్రణపై కొడంగల్ నియోజకవర్గ వ్యవసాయ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి విక్రయించే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నకిలీ, నిషేధిత విత్తనాల విక్రయం, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలను సహించబోమని హెచ్చరించారు. జిల్లాలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అవకతవకలకు పాల్పడిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు బీమా, రైతు భరోసా వంటి ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. విత్తనాల పంపిణీకి సంబంధించిన వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసి, రైతుల సంతకాలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఎరువులు, విత్తనాల నిల్వలను కూడా సక్రమంగా నమోదు చేయాలని చెప్పారు. ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వరి సాగును ప్రోత్సహిస్తోందని, అలాంటి వరి పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తోందని తెలిపారు. ఈ విషయంపై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించి సన్న రకం వరి సాగును ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డ్రోన్ కలకలానికి తెర..





- ఏనుగు మడుగు తాండ సమీపంలోని ఒ ఇంట్లో నుండి డ్రోన్ ఎగరవేత..
- భారీ సంఖ్యలో చేరుకున్న స్థానికులు..
- సిబ్బందిని ప్రశ్నించి పోలీసులకు సమాచారం అందజేసిన స్థానికులు..
- ఘటన స్థలికి చేరుకొని దర్యాప్తు చేపట్టిన సిఐ నర్సయ్య..

**కొత్తూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి) :** సిద్ధాపూర్‌లో గత మూడు రోజులలో డ్రోన్లను ఎగరవేస్తున్న సిబ్బందిని సోమవారం స్థానికులు గుర్తించి నిలదీశారు. సమాచారం అందుకున్న సిఐ నరసయ్య ఘటన స్థలికి చేరుకొని సిబ్బందిని ప్రశ్నించగా తమంత డిఆర్డిఏ అనుమతులతో యూని స్ట్రింగ్ టెక్నాలజీ సంస్థలో రాడార్ టెస్టింగ్ చేస్తున్నామని చెప్పారు. పోలీసులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డ్రోన్ లను ఎలా ఎగరవేస్తారని వారిని నిలదీసి అడిగారు. అనంతరం సీఐ మాట్లాడుతూ... శత్రు దేశాల నుంచి వచ్చే డ్రోన్లను గుర్తించి సైనికులకు సమాచారం అందించే రాడార్ టెస్టింగ్ నిర్వహిస్తున్నారని చెప్పారు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డంపింగ్ యార్డ్‌కు వీరికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. యూనిస్ట్రింగ్ టెక్నాలజీకి సీఈఓ శ్రీనివాసరాజు, ఎండీ నాగేందర్ బాబు, భవన యజమాని రమేష్ లను తగిన అనుమతి పత్రాలతో పోలీస్ స్టేషన్కు రావలసిందిగా సిబ్బందికి చెప్పానని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యల కోసం అధికారుల పర్యటన




- భారీ వరదల ముప్పు పాలిట పడకుండా శాశ్వత పరిష్కారంగా ఎస్ఎన్‌డిపి ప్రాజెక్టును పూర్తి చేయాలి
- మున్సిపల్ హైడ్రా అధికారులతో కలిసి సందర్శించిన తుంగతుర్తి రవి



**ఉప్పల్,జూన్ 15, (ప్రజా జ్యోతి) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, మేడిపల్లి పీర్జాదిగూడ డివిజన్లలో భారీ వర్షాల కారణంగా వరదలు సంభవించినప్పుడు నీరు నిల్వకుండా ఉండేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలను పరిశీలించడానికి మున్సిపల్ అధికారులు, హైడ్రా అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది సంయుక్తంగా పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ రహదారితో పాటు మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో గతంలో వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను సందర్శించి, నీటి పారుదల పరిస్థితులను పరిశీలించారు. తుంగతుర్తి రవి అధికారులకు ఆయా ముంపు ప్రాంతాలను చూపించి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. వర్షాకాలంలో వరద నీరు వేగంగా వెళ్లిపోయేలా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, అడ్డంకులను తొలగించడం, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అలాగే ఈ వరదలకు శాశ్వత పరిష్కారంగా ఎస్ఎన్‌డిపి ప్రాజెక్టును నిర్మించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తే వరదలకు చెక్ పెట్టొచని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు పరిస్థితిని సమీక్షించి, భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడతామని తెలిపారు. నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉన్న సమస్యలను గుర్తించి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలోఏసీపీ మోహన్ కుమార్, సీఐ శంకరయ్య , ట్రాఫిక్ సీఐ రవీందర్ ,హైడ్రా అధికారి మోహన్ రావు మున్సిపల్ (ఈ ఈ)రమేష్ బాబు, (డి ఈ) సాయినాథ్ గౌడ్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఈ), వర్క్ ఇన్స్పెక్టర్ లు,మున్సిపల్ సిబ్బంది, హైడ్రా సిబ్బంది, (డి ఆర్ ఎఫ్) డిజాస్టర్ రిస్క్యూ ఫోర్స్ సిబ్బంది, పోలీస్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, అంజిరెడ్డి, బర్రె నాగరాజు సోమయ్య, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్




**పరిగి, జూన్ 15 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపాలిటీ 8వ వార్డు పరిధిలోని కిష్టమ్మ గుడి తండా ప్రాథమిక పాఠశాలలో సోమవారం వార్డు కౌన్సిలర్ హబీబున్నిసా అయ్యూబ్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా హబీబున్నిసా అయ్యూబ్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పుస్తకాలు జ్ఞానానికి మూలాధారమని, వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఆదర్శ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. సమాజ అభివృద్ధికి విద్యే ప్రధాన ఆయుధమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తండా పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడంపై తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మినిస్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కొరకు తహశీల్దార్‌కి వినతి పత్రం

అందించిన మండల క్రీడాకారులు, యువకులు



**బషీరాబాద్ జూన్ 15 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలోని మినీ స్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలం కొరకు తహశీల్దార్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. బషీరాబాద్ మండల క్రీడాకారులు మరియు యువకుల ఎన్నో ఏళ్ల నాటి కల మన బషీరాబాద్ మండల కేంద్రం లో ఒక మినీ స్టేడియం కావాలని , మన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని బషీరాబాద్ మండలానికి మినీ స్టేడియం ఏర్పాటు చేస్తానని తెలిపారు.కావున సోమవారం రోజు యువకులు అందరూ కలిసి తహసిల్దార్‌కి ప్రభుత్వ స్థలం కొరకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింలు, అనూప్ ప్రసాద్, సంతోష్, నరేష్ రాథోడ్, రాఘవేందర్ చారి, అరవింద్, గోపాల్, రాము, లకన్ తదితరులు పాల్గొన్నారు.

## దేవసుగూరు వీరభద్ర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి దంపతులు



**కొత్తూర్ జూన్ 15 (ప్రజాజ్యోతి) :** సోమావతి అమావాస్య సందర్భంగా కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా దేవసుగూరులోని ప్రసిద్ధ వీరభద్ర స్వామి దేవాలయాన్ని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి గారు, చౌలపల్లి చరిత ప్రతాప్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులు, ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.వీరితో పాటు శంషాబాద్ శ్రీ సాయి విహార్ కాలనీ వాసులు అశోక్‌రెడ్డి దంపతులు, శ్రీరామ్‌రెడ్డి దంపతులు కూడా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు..

## మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు

- మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు



**కొత్తూర్ జూన్ 15 (ప్రజా జ్యోతి) :** మక్తగూడలో అన్ని వీధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో పెద్దగుట్ట తండా,పలు వీధులలో సుమారు 150 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ నిధులతో గ్రామంలోని అన్ని వీధులలో నూతన టెక్నాలజీతో రూపొందిన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామన్నారు.రాత్రి వేళల్లో గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోకుల రాజు, దయ్యాల శ్రీను,కే శ్రీనివాస్, ఎం.చందర్ నాయక్, జి కిష్టయ్య, బుచ్చయ్య, అంజయ్య, పర్వతాలు,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ముమ్మరంగా బడిబాట కార్యక్రమం,

ఎండపల్లి, జూన్ 15 ప్రజా జ్యోతి,
తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా బడి బాట కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తోంది. దానిలో భాగంగా మండలంలోని గుల్లకోట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచడం, డ్రాప్ అవుట్‌లను తగ్గించడం




విద్యార్థుల నమోదును ప్రోత్సహించడం కోసం బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గుల్లకోట సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్ పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్,అంగన్వాడి, సూపర్వైజర్ అంగన్వాడి టీచర్స్ ఏఎన్ఎం సునీత గ్రామస్తులు పాల్గొన్నారు,మండలంలోని పాతగూడూర్ గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆట,పాట, ఆహ్లాదకరమైన వాతావరణం, భోజనం, గుడ్డు,పాలు,పిల్లలకు స్నాక్స్ ఇవ్వడం జరుగుతుందని తల్లితండ్రులకు అవగాహన కల్పించారు.ఈకార్య క్రమం లో గ్రామ సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,ఏఎన్ఎం కళావతి అంగన్వాడీ టీచర్స్, పద్మ మంజుల మల్లేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి భారాస యువ నేత ఎండీ సల్మాన్

కొడిమ్యాల,జూన్ 15,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రానికి చెందిన భారాస యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎండీ సల్మాన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ లో చేరారు.



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఎల్‌కే గార్డెన్‌లో నిర్వహించిన బీఎల్ఏ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కష్టపడే కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు సల్మాన్ తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాయకత్వంలో పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోగూరి నాగ భూషణ్ రెడ్డి,ప్యాక్స్ ఛైర్మన్ రాజనర్సింగరావు,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డ జీవన్ రెడ్డి,మండల అధ్యక్షుడు కదారి మల్లేశం,ఏయంసి వైస్ చైర్మన్ రాజేష్,నాయకులు మహిపాల్ రెడ్డి,కమలాకర్ రెడ్డి, ముత్యం శంకర్,మ్యాకల మల్లేశం, అజయ్ రెడ్డి,వినోద్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు మృతి



ఇల్లంతకుంట జూన్ 15(ప్రజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు వెల్మ రామవ్వ 107 సోమవారం మృతి చెందింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రామవ్వ చనిపోయేంత వరకు తన పని తానే చేసుకుందని గ్రామంలో ప్రేమ ఆప్యాయలతతో ఇరుగు పొరుగు వారితో మెదిలి అందరికి మార్గదర్శకంగా నిలిచిందని కొనియాడారు. రామవ్వ నలుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు సంతానం ఉన్నారు. మనుమల్లు మనుమరాల్లు ఉన్నారు రామవ్వ అంత్యక్రియలకు గ్రామం నుండి అధిక సంఖ్యలో జనాలు భారీగా అంత్యక్రియలకు తరలివచ్చారు.

# జిల్లా ఆసుపత్రిలో చర్మవ్యాధుల చికిత్సకు నూతన పరికరాలు

## ... ఇకపై చర్మవ్యాధులకు మెరుగైన చికిత్స

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 15 ప్రజా జ్యోతి;
పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో చర్మవ్యాధుల చికిత్సకు అవసరమైన నూతన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక చొరవతో ఈ పరికరాలను ఆసుపత్రికి సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఈ పరికరాల ద్వారా చర్మంపై ఏర్పడే పులిపిరులు (వార్ట్స్), స్కిన్ ట్యాగ్‌లను సురక్షితంగా తొలగించడంతో పాటు ఇతర చిన్నపాటి చర్మ సంబంధిత సమస్యలకు కూడా



సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని వివరించారు. దీంతో జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు.
చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ప్రజలు జిల్లా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఈ ప్రత్యేక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రీధర్ కోరారు. కొత్త పరికరాల ద్వారా రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు

కరీంనగర్ బ్యూరో, జూన్ 15( ప్రజాజ్యోతి ) ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి , ఆర్డీవో షర్మిల, కలెక్టరేట్ ఏవో సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 256 దరఖాస్తులు రాగా.. అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 142,కరీంనగర్ నగరపాలిక సంస్థకు 60 వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ శాఖ, విద్యా శాఖల అధికారులతో మొదటి విడత రివ్యూ మీటింగ్ నిర్వహించామన్నారు. బుధవారం నిర్వహించే రెండో విడత మీటింగ్ కి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. మంగళవారం జడ్పీ కార్యాలయంలో డీపీఓ, డీఆర్డీఓ అధికారులతో సమావేశం ఉంటుందని పేర్కొన్నారు. పెండింగ్ కోర్టు కేసులు, దరఖాస్తులు, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని హాయ్ శాఖల అధికారులను ఆదేశించారు. ఈవారం యాక్షన్ ప్లాన్, తనిఖీ రిపోర్టులను శుక్రవారం సాయంత్రం లోగా సమర్పించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ



శాఖల వారీగా రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

# వృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు:

## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ

కరీంనగర్ బ్యూరో,జూన్ 15 (ప్రజాజ్యోతి ) ప్రపంచ వృద్ధుల దుర్వినియోగ వ్యతిరేక చైతన్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో వెలిచాల గ్రామ శివారులోని స్పందన వృద్ధుల ఆశ్రమంలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శివకుమార్ అనుమతితో, కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె. రాణి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు ఏ. కిరణ్ కుమార్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, పెరుక రంగయ్య, ప్యానెల్ అడ్వకేట్లు బాశెట్టి సమతారాణి, నిషా సింగ్ పాల్గొని వృద్ధుల హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించారు.సమాజంలో వృద్ధులపై జరుగుతున్న మానసిక, శారీరక వేధింపులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవడం పిల్లల కనీస బాధ్యత అని తెలిపారు.ఈ సందర్భంగా 'తల్లిదండ్రులు మరియు వృద్ధుల పోషణ–సంక్షేమ చట్టం, 2007' గురించి వివరించారు. పిల్లలు లేదా వారసులు వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే ఆర్డీఓ



ట్రిబ్యునల్ ద్వారా భరణం పొందే అవకాశం ఉందని చెప్పారు. అలాగే ఆస్తులను వారసుల పేరున రాసిచ్చిన తర్వాత వారు మోసపూరితంగా వ్యవహరిస్తే, ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేయించుకునే హక్కును కూడా ఈ చట్టం కల్పిస్తోందని వివరించారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా వృద్ధులకు ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులకు కోర్టుల ద్వారా ఉచిత న్యాయవాది సేవలు అందజేస్తామని చెప్పారు. కుటుంబ సమస్యలు, ఆస్తి వివాదాలు వంటి అంశాలను లీగల్ ఎయిడ్ కౌన్సెలింగ్, లోక్ అదాలత్‌ల ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని వివరించారు.వృద్ధులు ఎలాంటి వేధింపులు లేదా ఇబ్బందులు ఎదుర్కొన్నా అధైర్యపడకుండా జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యాలయాన్ని నేరుగా లేదా ఉచిత హెల్ప్‌లైన్ 15100 ద్వారా సంప్రదించి న్యాయ సహాయం పొందాలని సూచించారు.అనంతరం ఆశ్రమంలోని వయోవృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్, పారాలీగల్ వాలంటీర్లు షమీమ్, సుజాత, రవీందర్‌తో పాటు ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

# గడువులోగా 'ఇందిరమ్మ ఇండ్లు' పూర్తి చేయాలి: నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్,జూన్ 15(ప్రజా జ్యోతి ):-
మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో హౌజింగ్ శాఖ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఆయన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి, వాటి ప్రస్తుత స్థితిగతులపై అధికారులతో కమిషనర్ సుదీర్ఘంగా చర్చించారు.
డివిజన్ల వారీగా ఇండ్ల నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన, అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. లబ్ధిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి సమావేశంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. నగరవ్యాప్తంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రస్తుతం ఏయే దశల్లో ఉన్నాయో వాటి పూర్తి వివరాలను తక్షణమే నివేదిక రూపంలో అందించాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. "ఇప్పటివరకు ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులు ఉంటే, అందుకు గల కారణాలను అడిగి తెలుసుకుని ఆ వివరాలను సేకరించాలి. ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సాంకేతిక, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలి. ముఖ్యంగా ఎల్1 ఎల్2 ఎల్3 కేటగిరీలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు
ఈ సమీక్షా సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మొహియుద్దీన్, హౌజింగ్ శాఖ ఉన్నతాధికారులు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూలో ప్లేస్‌మెంట్ల జోరు..

- రూ.4 లక్షల ప్యాకేజీతో 17 మందికి ఉద్యోగాలు
- ప్లేస్‌మెంట్లలో నాచుపల్లి జేఎన్టీయూహెచ్ మరో మైలురాయి

కొడిమ్యాల, జూన్ 15,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో మరోసారి ప్రతిభ చాటారు. హైదరాబాద్‌కు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో కళాశాలకు చెందిన 17 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.4 లక్షల వేతన ప్యాకేజీ లభించనుంది. గత మార్చి 23న కళాశాల ప్రాంగణంలో రాత పరీక్ష, రెండు సాంకేతిక రౌండ్లు, హెచ్ఆర్ ఇంటర్వ్యూతో కూడిన నాలుగు దశల ఎంపిక ప్రక్రియ నిర్వహించగా, తుది ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఒకే సంస్థలో ఒకేసారి 17 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం కళాశాల చరిత్రలో తొలిసారని యాజమాన్యం తెలిపింది. ఈ విజయానికి కృషి చేసిన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ బి. సతీష్ కుమార్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరసింహ అభినందించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాస్, వివిధ విభాగాధిపతులు అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక సంస్థలతో క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు.



# అల్పాక్షరాలతోఅనాల్పార్థాన్ని సృష్టించడంలో మేటి మహాకవి శ్రీశ్రీ

వేములవాడ,జూన్,15:ప్రజాజ్యోతి.
వేములవాడ పట్టణములోని అర్బన్ కాలోనిలో గలప్రాథమిక పాఠశాల లో శ్రీ శ్రీ వర్ధంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృతిలక్ష్మీనారాయణఘనముగానివాళులుఅర్పించారు .లక్ష్మి నారాయణ మాట్లాడుచు " ఆశ మనిషిని బతికిస్తుంది. అక్షరం మనసును కదిలిస్తుంది. తలుచుకుంటే ప్రపంచాన్ని శాసిస్తుంది. ఈ మాటలను అక్షరాలు నిజం చేసి చూపించిన మహాకవి శ్రీశ్రీ అని, శ్రీశ్రీ ప్రముఖ తెలుగు కవి, హేతువాది, నాస్తికుడు, విప్లవ కవిగా, సాంప్రదాయ చందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించిన వాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా ప్రసిద్ధి చెందాడని, మహాప్రస్థానం అతని అత్యంత ప్రజాదరణ పొందిన రచనలలో ఒకటి అని, తెలుగు సాహిత్యంలో మహాప్రస్థానంతో నూతన ఒరవడిని సృష్టించి, అభ్యుదయ విప్లవ కవిత్వానికి ఊపిరి పోసిన ప్రముఖ కవి, గేయ రచయిత శ్రీ శ్రీ అని, ఆయన కలం నుంచి జాలువారిన పాటలు, కవితలు సమాజంలో చైతన్యాన్ని మార్పులు తెచ్చాయని, ఏప్రిల్ 30, 1910న విశాఖపట్నంలో జన్మించారని, చిన్నతనంలోనే తల్లి మరణించడంతో సవతి తల్లి సుభద్రమ్మ వద్ద పెరిగారని, శ్రీశ్రీ వ్యవహారిక భాషోద్యమంలో పాలుపంచుకున్నారని, పాత్రికేయ వృత్తి లోకి అడిగిపెట్టి ఆంధ్రప్రభ పత్రికలో సబ్ ఎడిటర్ గా, ఆకాశవాణి లోనూ పనిచేశారని, చందోబద్ధమైన సాంప్రదాయ పద్యాల నుంచి బయటకు వచ్చి వచన కవిత్వంలో ఆయన రాసిన మహాప్రస్థానం తెలుగు సాహిత్యంలోనే ఒక మైలురాయిగా నిలిచిందని, 'పాదవోయి భారతీయుడా.. ఆడవోయి ఆంధ్రుడా' జగమంత కుటుంబం నాది' తెలుగువీర లేవరా' వంటి ఎన్నో అద్భుతమైన సినీ గేయాలను అందించారని, సమాజంలో పీడిత వర్గాల అభ్యున్నతికి తన కలాన్ని ఆయుధంగా మలిచిన ఈ మహాకవి జూన్ 15, 1983న తుది శ్వాస విడిచారని, చైతన్య మూర్తి శ్రీశ్రీ సదా చిరస్మరణీయుడు'అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల,పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిఆలయంవిస్తరణ,అభివృద్ధి పనులను పరిశీలించిన రాష్ట్రప్రభుత్వవిప్ఆదిశ్రీనివాస్ పాల్గొన్న ఈవో రమాదేవి అధికారులు

వేములవాడ,జూన్,15:ప్రజాజ్యోతి.
వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దేవాదాయ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా మంత్రుల సహకారంతో ఆలయ అభివృద్ధి చేస్తున్నాం రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం దేశంలో ఎక్కడ లేని విధంగా రాజన్న ఆలయంలో కోడెలను కట్టేసే సంస్కృతి ఉంది 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు జరుగుతున్నాయి..విటి డి ఏ ఏస్





చైర్మన్ ,అధికారులు దేవాదయ అధికారుల సమన్వయంతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి పనులు ముమ్మరంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం రాజన్న ఆలయాన్ని పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు రాజన్న ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులు కావాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారు రాజన్న భక్తులు ఎన్నో ఏళ్లుగా ఆలయాన్ని విస్తీర్ణం చేయాలని ఎదురుచూస్తున్నారు ప్రజా ప్రభుత్వంలో నేడు అది నెరవేరుతుంది ఆగమ శాస్త్రం ప్రకారం శృంగేరి పీఠాధిపతుల సూచనలతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం నేడు అనిమిటి మండపా నిర్మాణ పనులు చేస్తున్నాం స్వామివారి ప్రతిపాత్రమైన సోమవారం రోజన నిర్మాణ పనులు జరుగుతున్నాయి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పని చేస్తూ ముందుకు పోతున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు వెళ్లిన రాజన్న ఆలయ అభివృద్ధిపై ఆరా తీస్తున్నారు మహా మండపంలో అనిమిటి మండపం బ్రాహ్మణ సత్రం, కోటి లింగాలు, ధర్మ గుండం వంటి అన్ని నిర్మాణాలు ఏక కాలంలో జరుగుతున్నాయి రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులు త్వరలోనే పూర్తి చేస్తాం రాజన్న అబివృద్ధి చేస్తున్న నేపథ్యంలో భక్తులకు బీమేశ్వర స్వామి వారి సన్నిధిలో దర్శనం కల్పిస్తున్నాం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నారు రాజన్న స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి త్వరలోనే రాజన్న అభివృద్ధిని పూర్తి చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తాం.

# బ్రాహ్మణ సత్రంలో నిర్వహి యించు యజర్వేద క్రమ పారాయణం లో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ,జూన్,15:ప్రజాజ్యోతి.
వేములవాడపట్టణంలోసోమవారం రోజున శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రంలో గత 6రోజులు గా జరుగుచున్న (అభినవ విద్యా తీర్థ సదనం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ కృష్ణ యజుర్వేద



హవన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోవేదపండితులు మునిసిపల్ చైర్మన్ పుల్కాం రాజు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తుమ్ మధు కౌన్సిలర్ లు తోట రాజు అన్నారం శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాగరం వెంకటస్వామి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ యువజన సంఘం కార్యవర్గం

చొప్పదండి, జూన్ 15 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం కొలిమికుంట కౌండిన్య గౌడ యువజన సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడుగా ములుగురు గోపి గౌడ్, ఉపాధ్యక్షుడుగా పెరుమాండ్ల



రాజు గౌడ్, కోశాధికారిగా బత్తిని శ్రీనివాస్ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గోపి గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలు ఎన్నో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

# బి ఆర్ ఎస్ సమావేశాన్ని విజయవంతం చేయండి పల్లె నరసింహారెడ్డి

ఇల్లంతకుంట జూన్ 15(ప్రజజ్యోతి)
మంగళవారం రోజున న రాజన్న సిరిసిల్ల జిల్లా మనకొండూర్ మండలంలోని అల్లునూర్ గ్రామం లోని లక్ష్మీ నరసింహ గార్డెన్ లో SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ )పై అవగాహనా, కార్యక్రమం భారత రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు పై పోలింగ్ బూత్ స్థాయి అవగహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బి ఆర్ ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిద్దిపేట శాసనసభ్యులు,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మానకొండూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ లు హాజరై దిశానిర్దేశం చేస్తారని తెలిపారు
కావున మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసిలు, ఉప సర్పంచ్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు,వార్డు సభ్యులు,గ్రామ శాఖ అధ్యక్షులు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు,అందరు హాజరు అయి సమావేశాన్ని విజయవంతం చేయగలరని కోరారు

# చదువే బంగారు భవిష్యత్ కు మార్గం దాసరి

● విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన చిట్టి నాయన



**సత్తుపల్లి జూన్15(ప్రజా జ్యోతి)**
చదువే విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం అవుతుందని,గంగారం అభివృద్ధి ప్రదాత, మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టినాయన) అన్నారు. మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల దాసరి వీరారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో వేసవికాలం సెలవులు ముగియటంతో,పాఠశాల పునః ప్రారంభం సోమవారం కావడంతో పాఠశాల చిన్నారులకు ప్రభుత్వ అందించే ఉచిత పాఠ్య పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువే రాజమార్గం చూపుతోందని, సమాజాన్ని,భవిష్యత్తును మార్చేది చదువు మాత్రమే అని, ప్రతి విద్యార్థి భక్తిశ్రద్ధలతో చదువుకొని, ఉన్నత శిఖరాలకు చేరుకుంటే,సమాజానికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందని వివరించారు. ఉపాధ్యాయుల పట్ల మర్యాదగా ఉ ఒడాలని, గత కాలంలో మేము చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులంటే భయపడే వాళ్ళమని, ప్రస్తుత రోజుల్లో చాలామంది విద్యార్థులు ఉపాధ్యాయులు పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్నారని, ఉపాధ్యాయులకు భయపడి, భయభక్తులతో చదివిన వాళ్లే జీవితంలో స్థిరపడుతున్నారని, వివరంగా విద్యార్థులకు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉన్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్య పుస్తకాలు, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, మంచిగా చదువుకోవాలని సూచించారు. విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకర్ల రేవతి, ఉ పాధ్యాయులు, విద్యార్థులు, మధుబాబు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఎమ్మెల్యే రాగమయి

● ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత సౌకర్యాలు ఎమ్మెల్యే





**సత్తుపల్లి జూన్15(ప్రజా జ్యోతి)**
చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా,పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కాలంతో పోలిస్తే, ప్రస్తుతం ఉన్న రోజుల్లో 100% రిజల్ట్ ప్రభుత్వ పాఠశాలలో వస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు చదువు కోసం ఎంతవరకైనా వెళ్లి, వాళ్ళ ఖర్చును భరించిదాము అనే ఉద్దేశంతో ఉన్నారని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, మంచిగా చదవాలని, విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరిచారని వారికి అభినందనలు తెలియజేశారు. మేము చదువుకునే రోజుల్లో ఎంతో దూరం నడిచి వెళ్లాల్సి వచ్చేదని, ఆ రోజుల్లో మహిళలను చదవనిచ్చేవారు కాదని, ఎంతో కష్టపడి చదువుకోవటం వల్ల ఉన్నత స్థితిలో ఉన్నామని, భక్తిశ్రద్ధలతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు మీదేనని, మీ చదువు సంస్కారంతో కూడిన చదువు కావాలని,దీని వల్ల సమాజానికి,తల్లిదండ్రులకి ఉపాధ్యాయులకు గొప్ప కీర్తి లభిస్తుందని అన్నారు. మిడ్ డే మీల్స్ సైతం ఉ పాధ్యాయులు దగ్గరుండి మంచిగా అందిస్తున్నారని, ప్రతి విద్యార్థి మంచిగా చదువుకోవాలని,పాఠశాల తొలి రోజు వచ్చి మిమ్మల్ని ఆశీర్వదించాలని,మీ పాఠశాలకు వచ్చానని తెలియజేశారు. ఇదే పాఠశాలలో 500 మార్కులు సాధించడం అభినందనీయమని, విద్యార్థులకు అల్పాహారం, పాలు, యూనిఫామ్ వంటివి ఉచితంగా సంక్షేమ పథకాలు అందిస్తుంటే, పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించడం విడ్డూరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇంకా మంచి రిజల్ట్ రావాలని, మంచిగా చదవాలని, మీ అందరి కోసం నేను అండగా ఉంటానని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు,మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, యుపిఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శైలా కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి
# మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి, జూన్ 15 ప్రజా జ్యోతి:**
నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ శు భాకాంక్షలు అనంతరం వికలాంగులకి, వృద్ధులకు పులిహోర పంపిణీ చేశారు. బొందయ్య,ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రేగురి వాసవి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు దోస్పాటి శేఖర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ, నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,గండు సైదులు, పసుపులేటి ఉపేందర్, చెరుకు రంగయ్య, లింగం వెంకన్న,లింగం శీను, నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్, కోడి రెక్కల వినోద్, పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కో కో ఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్, గండు జానయ్య,కైలాసపు గోపి, రాయపూడి రోహిత్, తోట వాసు, మన్నె నరేష్, కాసాని సందీప్, గోనెగుంట్ల కోటేశ్వరరావు,గంధం నాగరాజు, కొమ్మూరి నరేష్, అనంతు మనోజ్, ఎర్ర శివ,కాసాని సత్యనారాయణ, కడియాల నరేష్, సమ్మటి శివ గణేష్, మాజీ ఎంపీటీసీ మారుతి సైదులు, లాల్ పాషా, మహబూబ్ పాషా, బచ్చలకూరి నాగేశ్వరరావు, బచ్చలకూరి సందీప్, షేక్ సైదా, పెద్దపాక ముత్తయ్య, బాలబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా నిల్వలు ముందస్తుగా ఏర్పాటు చేయాలి

● తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగొండ అంజయ్య







**కల్లూరు, జూన్ 15 : ప్రజాజ్యోతి**
కల్లూరు వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ముదిగొండ అంజయ్య మాట్లాడుతూ నకిలీ విత్తనాలు సరఫరా చేసే కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని కంపెనీ లైసెన్సులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కల్లూరు మండలం వ్యవసాయ అధికారి కార్యాలయం జరిగిన నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ నాసిరకం విత్తనాలు అత్యధికంగా రైతులకు చేరుతున్నాయని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . నాసిరకం విత్తనాలు సాగు చేయడం వల్ల దిగుబడులు తగ్గటంతో పాటు క్రిమి కీటకాలు బెడద పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుర్తింపు పొందిన విత్తన సంస్థలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని, పంట నష్టపోయిన రైతాంగానికి కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్లలో కొనుగోలు చేసిన మొక్కజొన్నలు రైతులకు రెండు నెలలు గడిచిన ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు. వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గత వ్యవసాయ సీజన్లో యూరియా కొరత కారణంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు కావున ఈ సీజన్లో యూరియా నిలువలు అధికంగా ఉంచాలని యూరియా యాప్ ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రత్యక్షంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి రూప కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు సామినేని హనుమంతరావు, రైతు సంఘం నాయకులు మాదల వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జునరావు, రైతులు మండేపూడి చిన్న నాసరయ్య, అల్లి రాజేష్ , ఎస్కే హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిప్యూటీ సీఎం బట్టి జన్మదిన వేడుకలు



**సత్తుపల్లి జూన్15(ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో, జన్మదిన వేడుకలను ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భారీ కేకు కట్ చేసి,అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి,జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి తర్వాత ఉప



ముఖ్యమంత్రిగా,మన ఖమ్మం జిల్లా వ్యక్తి కావటం మనం చేసుకున్న అదృష్టమని, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి వారు మన జిల్లాకి చెందటంతో అభివృద్ధికి తిరుగులేకుండా ఉందని, ఏ అవసరం అయినా వారి దగ్గరికి వెళ్లి నియోజకవర్గ సమస్యలు వివరించి, నియోజకవర్గ అభివృద్ధివైపు నడిపించే దిశగా మేమంతా సిద్ధంగా ఉన్నామని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకోని,( పజలకు మరింత సేవలు చేయాలని, వివిధ పదవుల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, భగవంతుడు ఆయనకు అష్టైశ్వర్యాలు, ఆరోగ్యం అందించాలని వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భీమిరెడ్డి సుబ్బారెడ్డి,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,చల్లగుండ్ల కృష్ణయ్య, షరీఫ్, రామారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, మహిళా యూత్ సభ్యులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు తిరిగి స్వాగతం





**నేలకొండపల్లి, జూన్ 15 ప్రజాజ్యోతి:**
సెలవుల సందడి ముగిసింది. నెలకొండపల్లి మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు సోమవారం (జూన్ 15) నుండి పునఃప్రారంభం కానున్నాయి. నెలల తరబడి ఆటపాటలతో, పల్లెటూరి ఒడిలో అమ్మమ్మ, తాతయ్యల ప్రేమను ఆస్వాదిస్తూ గడిపిన విద్యార్థులు, మళ్ళీ పుస్తకాల బాట పట్టేందుకు సిద్ధమయ్యారు.

**వినోదానికి ఫుల్‌స్టాప్.. విజ్ఞానానికి శ్రీకారం**

వేసవి సెలవులు అనేగానే ముందుగా గుర్తొచ్చేవి అమ్మమ్మ, తాతయ్యల ఇళ్లు. నెలకొండపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులందరూ పల్లెటూరి వాతావరణంలో, తోటి మిత్రులతో కలిసి చెట్లు ఎక్కడం,



కబడ్డీ, కోకో వంటి ఆటలతో కాలక్షేపం చేశారు. ఈ సుదీర్ఘ సెలవుల ముగింపుతో, ఇప్పుడు ఆటపాటల నుండి పాఠశాలలోని తరగతి గదుల వైపు విద్యార్థుల దృష్టి మళ్లింది. సోమవారం నుండి విద్యార్థులు తమ వినోదపు ప్రపంచానికి ఫుల్‌స్టాప్ పెట్టి, చదువుల లక్ష్యంతో తిరిగి పాఠశాలలకు రానున్నారు.

**'బడిబాట'తో సందడి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడిబాట' కార్యక్రమం, పాఠశాలల పునఃప్రారంభాన్ని పండుగలా మార్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి, బడి వయస్సు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేశారు.
**వేడుకలు:** పాఠశాల ఆవరణలను తోరణాలతో,




రంగురంగుల ముగ్గులతో ఉపాధ్యాయులు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. బడిబాటలో భాగంగా చేరిన నూతన విద్యార్థులకు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచేందుకు పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, మరియు ఉచిత యూనిఫాంల పంపిణీకి అధికారులు సర్వం సిద్ధం చేశారు.

**విద్యార్థుల భవితకు బాటలు**

విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేందుకు, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉ పాధ్యాయులు సిద్ధంగా ఉన్నారు. తరగతి గదుల్లో కొత్త పాఠాలు, ప్రాజెక్టులు, మరియు క్రీడా కార్యకలాపాలతో విద్యా సంవత్సరం సందడిగా సాగనుంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఉత్సాహంగా బడికి పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు.

**ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు**

ఈ నూతన విద్యా సంవత్సరం విద్యార్థులకు అద్భుతమైన జ్ఞానాన్ని అందించాలని, ఉపాధ్యాయులకు సంతృప్తికరమైన బోధనా వాతావరణాన్ని కల్పించాలని ఆకాంక్షిద్దాం. క్రమశిక్షణతో కూడిన విద్యే విజయానికి సోపానమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుందాం.బడి గంట మోతలతో విద్యా సంవత్సరం మంగళప్రదంగా ప్రారంభం కావాలని కోరుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి మరియు తల్లిదండ్రులకు విద్యా సంవత్సర ప్రజా జ్యోతి హృదయపూర్వక శుభాకాంక్షలు.

## టేకులపల్లిలో ప్రైవేట్ పాఠశాలల
# అక్రమ ఫీజులపై చర్యలు తీసుకోవాలి

● ప్రైవేట్ బుక్‌స్టాల్‌తో ఒప్పందం.. వారు చెప్పిన రేటుకే పుస్తకాలు కొనాల్సిందే

● లంబాడా హక్కుల పోరాట సమితి డిమాండ్

**టేకులపల్లి,జూన్15 ప్రజాజ్యోతి:**
టేకులపల్లి మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యాసంస్థలు, ముఖ్యంగా మాంటిసోరి స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు, డొనేషన్లు, పుస్తకాల పేరుతో వివిధ రకాల అదనపు చార్జీలు వసూలు చేస్తూ అమాయక ఆదివాసీ, గిరిజన తల్లిదండ్రులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నాయని లంబాడా హక్కుల పోరాట సమితి (నంగారా భేరి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆరోపించింది. ఈ మేరకు జిల్లా కమిటీ అధ్యక్షుడు భూక్య లాలు నాయక్, మండల అధ్యక్షుడు మూడ్ హుస్సేన్ నాయక్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన టేకులపల్లి మండలంలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని మాంటిసోరి స్కూల్ యాజమాన్యం అక్రమ వసూళ్లకు పాల్పడుతోందని ఆరోపించారు. అంతేకాకుండా, కొన్ని ప్రైవేట్ బుక్‌స్టాళ్లతో పాఠశాల యాజమాన్యాలు ఒప్పందాలు చేసుకుని, తల్లిదండ్రులు ఇతర చోట్ల పుస్తకాలు కొనుగోలు చేయకుండా నిర్బంధిస్తున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం సూచించిన బుక్‌స్టాల్‌లోనే, వారు నిర్ణయించిన అధిక ధరలకు పుస్తకాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. దీంతో పేద, మధ్యతరగతి, గిరిజన కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్



విద్యాసంస్థల ఫీజుల వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ చేపట్టాలని, అక్రమ ఫీజులు, డొనేషన్లు, బలవంతపు పుస్తకాల విక్రయాలను అరికట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసీ, గిరిజన కుటుంబాల తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## పత్తి, మొక్కజొన్నకు బదులుగా
# ప్రత్యామ్నాయంగా వేరే పంటలు సాగుపై దృష్టి పెట్టాలి

● ఇల్లందు వ్యవసాయ సహాయ సంచాలకులు లాల్చంద్ సూచన

**టేకులపల్లి, జూన్ 15, ప్రజాజ్యోతి:**
టేకులపల్లి మండల పరిధిలోని కొత్త తండా (పి) గ్రామంలో సోమవారం ఇల్లందు వ్యవసాయ సహాయ సంచాలకులు లాల్చంద్ రైతులకు పంటల సాగుపై పలు సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. తక్కువ వర్షపాతం ఉన్న పరిస్థితుల్లో పత్తి,మొక్కజొన్న పంటకు బదులుగా పెసర, కంది, కూరగాయలు, నువ్వులు, పామ్ ఆయిల్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున, 60 నుంచి 70 మిల్లీమీటర్ల మేర సరిపడా వర్షపాతం కురిసే వరకు పొడి దుక్కిలో విత్తనాలు విత్తవద్దని హెచ్చరించారు.వరి సాగు చేసే రైతులు ప్రభుత్వం సూచించిన బీపీటీ-5204, హెచ్ఎంటీ, తెలంగాణ సోనా, కేఎన్ఎం-1638, డబ్ల్యూజీఎల్-44, జేజీఎల్-1798, డబ్ల్యూజీఎల్-962 రకాలనే సాగు చేయాలని సూచించారు. అనంత రం గ్రామంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేసి, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉ ంచాలని వ్యాపారులకు సూచించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటించి శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో అన్నపూర్ణ, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.



# డీఎంహెచ్‌వో రాంకుమార్‌కు వైద్యుల శుభాకాంక్షలు

## ప్రభుత్వ వైద్యుల సంఘం, ఐఎంఏ ప్రతినిధుల శుభాకాంక్షలు

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 15, (ప్రజా జ్యోతి): నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో)గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్.డి. రాంకుమార్‌ను ప్రభుత్వ వైద్యుల సంఘం (టీజీజీడీఏ) హనుమకొండ యూనిట్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుల సంఘం హనుమకొండ యూనిట్ అధ్యక్షుడు డాక్టర్ టి. మదన్మోహన్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీకృష్ణారావు,



కార్యదర్శి డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ గౌతమ్ చౌహాన్, ఇతర కార్యవర్గ సభ్యులు డీఎంహెచ్‌వోను పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.అలాగే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కార్యదర్శి డాక్టర్ శిరీష్, మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ నరేష్ కూడా డాక్టర్ రాంకుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ప్రజారోగ్య సేవల మెరుగుదలకు, వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించడంలో డాక్టర్ రాంకుమార్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా వైద్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌వోగా ఆయన విజయవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలుగా సువర్ణ మల్లన్న పాటిల్

జహీరాబాద్, జూన్ 15( ప్రజా జ్యోతి న్యూస్) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) అధ్యక్షురాలు నిర్మాల జగ్గారెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుల పేర్లను విడుదల చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా సువర్ణ మల్లన్న పాటిల్ ను నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జహీరాబాద్ ఎంపి.సురేష్ కుమార్ షెట్కార్, డిసిసి అధ్యక్షురాలు నిర్మాల జగ్గారెడ్డి,



జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ చంద్రశేఖర్, సెట్విన్ చైర్మన్ గిరిదర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, మాజి జడ్పీటీసీ రాందాస్, నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలను మండలం లోని ప్రతి గ్రామంలో ప్రజలకు వివరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని సువర్ణ మల్లన్న పాటిల్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సువర్ణ మల్లన్న పాటిల్ ను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారి సంఖ్యలో పాల్గొని శాలువ, పూల దండలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారి సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

జహీరాబాద్, జూన్ 15(ప్రజా జ్యోతి న్యూస్) జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా ఆధ్వర్యంలో ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు భట్టి విక్రమార్క మల్లు నిరంతర ప్రజా పోరాట యోధుడు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



జన్మదినం సందర్భంగా, సోమవారం హైదరాబాద్, ప్రజా భవన్ లోని నివాసంలో ఆయనను కలిసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేసి నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుంచి రాజకీయా ల్లోకి అడుగుపెట్టి తన కృషి, నిజాయితీ, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నాలుగు దశాబ్దాలకుపైగా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడి గా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషుల తరపున అస్మా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని ప్రశంసించడమే కాకుండా, ఆయన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో -నులిపురుగుల నివారణపై ప్రత్యేక దృష్టి

## అన్ని శాఖల సమన్వయంతో ప్రతి చిన్నారికి సేవలు అందేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 15, (ప్రజా జ్యోతి): జిల్లాలో పల్స్ పోలియో, స్టాప్ డయేరియా





క్యాంపెయిన్, జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయా కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలో 0–5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ నెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ట్రాన్సిట్ పాయింట్లతో పాటు అన్ని పోలియో కేంద్రాల్లో పిల్లలకు చుక్కలు వేయాలని ఆదేశించారు. జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా చూడాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డయేరియా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచడంతో పాటు విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాం కుమార్ మాట్లాడుతూ, జూన్ 28న జిల్లాలోని 84,298 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం 472 పోలియో బూత్‌లు, మొబైల్ బృందాలు, ట్రాన్సిట్ పాయింట్లు, అధిక ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.జూన్ 15 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే జూలై 13, 20 తేదీల్లో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించి ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు.

# దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావొద్దు

## ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

## ప్రజావాణిలో 263 దరఖాస్తుల స్వీకరణ

## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, జూన్ 15, (ప్రజా జ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి ప్రజలకు త్వరితగతిన సేవలు



అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ప్రజల నుంచి అందిన దరఖాస్తుల నమోదు, పరిష్కార ప్రక్రియపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించిన వెంటనే వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. దరఖాస్తుల నమోదు కోసం అవసరమైతే అదనపు కంప్యూటర్లు, సిబ్బందిని ఏర్పాటు చేసి రసీదుల జారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన అనంతరం కూడా రసీదుల కోసం అర్జీదారులు నిరీక్షించాల్సిన పరిస్థితి లేకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలకు సంబంధించిన మొత్తం 263 దరఖాస్తులు అందాయి. అలాగే జిల్లా పరిధిలోని హనుమకొండ, పరకాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవోలు, సంబంధిత అధికారులు ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి (ప్రజా జ్యోతి)జూన్ 15: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులను సమగ్రంగా పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంగీత తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రజల నుంచి ఫిర్యాదులు,







వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎలాంటి జాప్యం చేయరాదని చెప్పారు. అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని వివిధ డివిజన్లు మరియు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 62 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌లో 31, సంగారెడ్డి డివిజన్‌కు 15, ఆందోల్ డివిజన్‌లో 0, నారాయణఖేడ్ డివిజన్‌లో 10, జహీరాబాద్ డివిజన్‌లో 6 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ ఉన్న వరి వంగడాలకే ప్రోత్సాహం



మొదటిపేజీ తరువాయి..

వంగడాలతోనే రైతులకు లాభాలు వస్తాయని వివరించారు. మార్కెట్ డిమాండ్ ఉన్న వరి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆదరణ ఉన్న బియ్యం ఉత్పత్తిని పెంచాలని సూచించారు. రైతుల ఆదాయం పెంచే పంటల సాగును ప్రోత్సహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. గ్రామస్థాయిలో రైతులకు చైతన్య సదస్సులు నిర్వహించాలని సూచించారు. రైతులకు మార్కెట్ ఆధారిత పంటల సాగుపై మార్గనిర్దేశర చేయాలని నిర్ణయించామని అన్నారు. డిమాండ్ లేని వరి రకాల సాగును క్రమంగా తగ్గించాలని చెప్పారు. వినియోగదారులు, మిల్లర్లు కోరుకునే వరి రకాలకే ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎగుమతులకు అనుకూలమైన నిర్దిష్ట వరి రకాల సాగు విస్తరణపై దృష్టి పెట్టాలని భట్టి విక్రమార్క మార్గనిర్దేశం చేశారు. వానాకాలం సాగుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ధాన్యం కొనుగోలు పక్రియను కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

# తెలంగాణలో మోగిన బడిగంటలు

మొదటిపేజీ తరువాయి..

తొలిరోజు వస్తున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వేసవి సెలవులతో బోసిపోయిన పాఠశాలలు సందడిగా మారాయి. తెలంగాణలో పాఠశాలలు తెరచుకోవడంతో తల్లిదండ్రులు మళ్లీ బిజీ అయ్యారు. కొత్త పుస్తకాలు.. ఏకరూప దుస్తులతో బడులకు వెళ్లే చిన్నారులతో సందడి నెలకొంది. ఈసారి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తగా అల్పాహారాన్ని అందించనున్నారు. తొలి రోజే పాఠశాలల్లో పుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అమావాస్య రోజు పాఠశాలలు రీఓపెన్ కావడంతో మొదటి రోజు హాజరు శాతం భారీగా తగ్గింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్కూళ్లలో చాలా తక్కువ మంది విద్యార్థులపై హాజరయ్యారు. కొన్ని చోట్ల పదుల సంఖ్యలోనే విద్యార్థులు హాజరవ్వగా.. ఇక రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గీతానగర్‌లోని బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఒక్కతే పాఠశాలకు వచ్చింది. తోటి క్లాస్‌మేట్స్ ఎవరూ లేకపోవడంతో ఆ విద్యార్థిని ఒంటరిగానే క్లాస్ రూంలో కూర్చుంది. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఈ పునఃప్రారంభ తేదీ అమావాస్య రోజు రావడంతో కొందరు అశుభంగా భావిస్తున్నారు. ఈ రోజున కొత్త పనులు, చదువులు ప్రారంభించడం మంచిది కాదని తల్లిదండ్రులు భావిస్తున్నారు. తెల్లవారి పంపుదామంటే మంగళవారం అవుతుండడంతో ఈ రెండు రోజులు పిల్లలను ఇంటి వద్దే ఉంచాలని వారు ఆలోచిస్తున్నారు. దీంతో ఈ రోజుల్లో విద్యార్థుల హాజరు తగ్గే అవకాశం ఉంది. కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ముందుగానే అమావాస్యను ఆలోచించి ఈ నెల 17న బుధవారం, 19న శుక్రవారం ప్రారంభించేందుకు నిర్ణయించాయి.

# తెలంగాణ వ్యాప్తంగా 'బ్రేక్‌ఫాస్ట్ విత్ మిల్క్' పథకం

మొదటిపేజీ తరువాయి..

చదివే విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వ విద్యను ప్రోత్సహించే విధంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. వారంలో 6 రోజులు మంచి బ్రేక్‌ఫాస్ట్ పాలు, రాగి జావాను అందిస్తున్నామని.. దాదాపు రూ.800 కోట్ల వ్యయంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ స్కూళ్లకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వ స్కూళ్లో చదివితేనే ప్రభుత్వ పథకాలు అందుతాయనే రోజులు రానున్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రభుత్వ పథకాలు కావాలి కానీ ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూల్ వద్దు అనే భావన ఉందన్నారు. దాన్ని తొలగించేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు రూ.800 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, కలెక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య పరిష్కరించాలి

## –అమీన్‌పూర్ మున్సిపల్ అధికారులకు వాణినగర్ కాలనీవాసుల వినతి



అమీన్‌పూర్(ప్రజాజ్యోతి): వాణినగర్ కాలనీ రోడ్ నంబర్–4లో నెలకొన్న తీవ్ర త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు అమీన్‌పూర్ మున్సిపల్ అధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. కాలనీలో గత కొంతకాలంగా త్రాగునీటి సరఫరా సక్రమంగా జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు. తగిన ఒత్తిడితో నీరు రాకపోవడంతో పలువురు ప్రైవేటు ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో నీటి అవసరాలు పెరిగిన నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమైందని తెలిపారు. అదేవిధంగా కాలనీలోని కొన్ని ప్రాంతాలకు తాగునీటి పైపులైన్లు పాతబడిపోవడంతో తరచూ లీకేజీలు ఏర్పడుతున్నాయని, వాటి కారణంగా నీటి వృథా జరుగుతోందని వివరించారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పైపులైన్లు మరమ్మతులు చేపట్టడంతో పాటు నీటి సరఫరా సమయాలను పెంచాలని కోరారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరమైన త్రాగునీటిని అందించడం స్థానిక సంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు కాలనీలో పర్యటించి సమస్యను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు నాగేశ్వరరావు, హనుమంతు రెడ్డి, శ్రీనివాసరావు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ పాఠశాలలే లక్ష్యం..

## టాయిలెట్లు స్వయంగా శుభ్రం చేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## ఎంపీ నిధులతో పాఠశాలలో బోరు ప్రారంభించిన ఎంపి

యాలాల్, జూన్ 15, ప్రజాజ్యోతి: ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం కల్పిస్తూ,విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు.స్వచ్ఛ పాఠశాలల ఆశయాన్ని కార్యరూపంలో చూపిస్తూ యాలాల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మరుగుదొడ్లను స్వయంగా శుభ్రపరిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్ల పరిశుభ్రతపై





అవగాహన పెంచేందుకు గతంలోనే ప్రత్యేక టాయిలెట్ క్లీనింగ్ వాహనాన్ని ఏర్పాటు చేసిన ఎంపీ,ఆ వాహనం ద్వారా అందుబాటులో ఉన్న ఆధునిక సదుపాయాలతో మరుగుదొడ్లను శుభ్రపరిచారు.చీపురు వంటి సాధనాలు అవసరం లేకుండా ప్రెజర్ పంప్ సహాయంతో టాయిలెట్లను సమర్థవంతంగా శుభ్రం చేశారు.ఎంపీ చొరవతో కేజీబీవీ పిఎంశ్రీ పాఠశాలలు నూతన బోర్లు ప్రారంభించిన ఎంపీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరుగుదొడ్లను శుభ్రపరచడం సిగ్గుపడాల్సిన విషయం కాదని, పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామ ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా,టాయిలెట్ క్లీనింగ్ కోసం ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పరిశుభ్రతతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశమూ ఉందని తెలిపారు. ప్రజాప్రతినిధిగా సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీసుకుంటున్న ఈ వినూత్న కార్యక్రమానికి స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం



చేస్తున్నారు. స్వచ్ఛ పాఠశాలలు – ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేస్తాయని,ప్రతి ఒక్కరూ పరిశుభ్రత ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఎంపీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గం సభ్యులు యు రమేష్ కుమార్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,జుంటుపల్లి నారాయణ రెడ్డి,మాజీ అధ్యక్షులు యాదగిరి,ఉప సర్పంచ్ వెంకటేష్, ఎమ్మార్వో గాయత్రి,ఎంపీడీవో శ్రీనిజ, ఎంఈఓ మైపాల్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967